


పెన్ పవర్
తెలంగాణ రౌండప్

2026 ఆగష్టు 27 కూల్చివేతల ప్రెస్‌నోట్‌తో 28న 'పెన్ పవర్' దినపత్రికలో వార్తా కథనం..


పెన్ పవర్
శుక్రవారం 28 ఆగష్టు 2026
పెన్ పవర్
తెలంగాణ రౌండప్
కూల్చివేతలా..?
'మళ్ళీ' కట్టుకోమని సంకేతాలా..?

# ఆగష్టు 27న కూల్చివేశామన్న అక్రమ భవనం..!

# మళ్లీ ఎలా పూర్తయింది..?

ఆగష్టు 27న చర్యల తర్వాత ఇలా దర్జాగా పనులు..



- కూల్చివేతల పేరుతో హడావుడి.. ఆపై అక్రమ నిర్మాణం పూర్తి..! అధికారుల నిఘా ఏమైంది..?
- బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు..!
- 120 గజాల్లో అనుమతుల్లేని జీ౦5 నిర్మాణం.. చర్యలపై 'పెన్ పవర్' ముందే లేవనెత్తిన ప్రశ్నలు చర్చనీయాంశం..?
- ప్రెస్‌నోట్ విడుదలతోనే బాధ్యత ముగిసిందా..? కూల్చిన నిర్మాణం తిరిగి ఎలా పూర్తయింది..?

- గచ్చిబౌలి ఘటనతో సిఎంసి కమిషనర్ ఆదేశాలను, దుండిగల్ సర్కిల్ అధికారులు బేఖాతర్..
- ఆగస్టు 27న కూల్చివేతలు.. అదే భవనం నిర్మాణం పూర్తి..! అధికారుల చర్యల ఫలితం ఇదేనా..?
- 120 గజాల్లో జీ౦5 నిర్మాణం.. అనుమతులు లేవన్న అధికారులు కూల్చివేత..?
- కూల్చివేతల తర్వాత మళ్లీ నిర్మాణం ఎలా సాగింది? పర్యవేక్షణ బాధ్యత ఎవరిది?
- పెన్ పవర్ ముందే లేవనెత్తిన ప్రశ్నలు నిజమేనని రుజువులు..?
- చర్యలపై మున్సిపల్ అధికారుల పత్రికా ప్రకటనలకు భౌతికంగా నెలకొన్న పరిస్థితులకు పొంతన ఏది..?
- ప్రత్యేక నిఘా బృందాలు ఏం చేస్తున్నాయి..? అక్రమ నిర్మాణం పూర్తయ్యేవరకు గుర్తించలేదా..?
- నిర్లక్ష్యమా..?పర్యవేక్షణా వైఫల్యమా..? దుండిగల్ సర్కిల్-59 సిఎంసి అధికారుల తీరుపై విమర్శలు..

-4లో



అధికారుల పర్యవేక్షణ లేమితో, ఆగష్టు 27న కూల్చేసిన అక్రమ నిర్మాణం ఇలా తుది మెరుగులు..

## సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు..

## రంగంలోకి సీఐడీ..14 మంది మిల్లర్లు అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై సీఐడీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఖరీఫ్ 2025--26 సీజన్‌లో ధాన్యం కేటాయింపులు, మిల్లింగ్ ప్రక్రియ, ఎఫ్‌సీఐకి బియ్యం సరఫరా వ్యవహారాలపై విచారణ చేపట్టారు. సన్న బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా, అందుకు బదులుగా

- మిగతా 6లో...




## యూనిక్ కంపెనీ పెట్టుబడుల మోసం..

## కరీంనగర్ లో రూ.28 కోట్ల వరకు టోకరా?




**కరీంనగర్ పెన్ పవర్:** యూనిక్ కంపెనీ పేరుతో పెట్టుబడులు సేకరించి, తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలపై ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. యూనిక్ మెర్కంటైల్, స్వయం మల్టీస్టేట్ సొసైటీల పేరుతో వివిధ పెట్టుబడి పథకాలను నిర్వహిస్తూ ప్రజల నుంచి పెద్ద మొత్తంలో నగదు సేకరించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.నెలవారీ పెట్టుబడి

- మిగతా 6లో...

బౌరంపేట్‌లో అక్రమ భారీ షెడ్డు నిర్మాణం..



# భారీ అక్రమ షెడ్డుపై..!

# సంచలన ఆరోపణలు..!

- 22-ఎ నిషేధిత జాబితాలో భూమిగా..! అనుమతులు లేకుండానే భారీ షెడ్డు నిర్మాణం..?
- సర్వే నెంబర్ 653 నా..? 657/1, 658/1 నా..? షెడ్డుపై బోర్డు వివరాలతో మరిన్ని అనుమానాలు..!
- డిప్యూటీ కమిషనర్, టీపీఎస్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు శూన్యం..?

-5లో

# ఆగస్టు 27న కూల్చివేశామన్న అక్రమ భవనం..!
# మళ్లీ ఎలా పూర్తయింది..?



ఇందిరమ్మ కాలనీలోని నిర్మాణం ఈ దశలో మున్సిపల్ చర్యలు..



ఇందిరమ్మ కాలనీలో 2026 ఆగస్టు 27న ఇలా ఫొటోషూట్ కూల్చివేతలు..



ఆగస్టు 27న ఇలా స్లాబ్‌కు రంధ్రాలు చేసి వదిలేసిన మున్సిపల్ అధికారులు..



పెన్ పవర్

సైబరాబాద్ మహానగర పాలక సంస్థ

బౌరంపేట్‌లో కూల్చివేతలు..

ముడుపుల కోసమేనా..?

•కూల్చిన అక్రమ నిర్మాణంలో దర్జాగా పనులు..!
•ఉత్తుత్తి చర్యలతో లంచావతారుల విధుల నిర్వహణ..?

•డిప్యూటీ కమిషనర్ సమాధానం ఏది..? 'ఏసిపి-టిపిఎస్' విధులే కరప్షనా..?
•అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా ఆరోపణలు..
•టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది..?
•కూల్చివేసిన తర్వాత నిర్మాణంలో పనులు ఎలా కొనసాగుతున్నాయి..?

-5లో

epaper.penpower.in | 2026-09-28 | Page: 1
For more details, visit epaper.penpower.in

చిన్న విస్తీర్ణాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలను గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు, దుండిగల్ సర్కిల్-59 సిఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రకటించినప్పటికీ, ఆచరణలో విఫలమవుతున్నారని తెలుస్తోంది.. ఈ ఒక్క బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ అక్రమ నిర్మాణమే కాదు.. మున్సిపల్ పరిధిలోని బహుదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలోనూ, 57 గజాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను ఒకదాన్ని స్లాబ్‌లు కూల్చేసిన అధికారులు.. మరో నిర్మాణం సుమారు 45-50 గజాల్లో నిర్మాణం చేపట్టి, అనుమతులకు దరఖాస్తు చేసుకోగా, అధికారులు తిరస్కరించినట్లు సమాచారం.. నిర్మాణం చేపట్టడానికి ముందే తీసుకోవాల్సిన పర్మిషన్, నిర్మాణం తుది దశలో దరఖాస్తు చేసుకుంటే తిరస్కరించడమే సరైన నిర్ణయం.. అయితే అక్రమమని తెలిసిన అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనేదే ప్రశ్నార్థకంగా మారింది..

## ఇందిరమ్మ పట్టాల స్థలాల్లో.. అనుమతుల్లేని బహుళ అంతస్తులు..?

ఈ వ్యవహారంలో మరో ముఖ్యమైన అంశం ఇందిరమ్మ కాలనీ స్థలాల వినియోగం.. స్థానికంగా అందిన సమాచారం ప్రకారం, సర్వే నెంబర్ 576లో 2007--2008 ప్రాంతంలో పేదలకు 60 గజాల చొప్పున సుమారు 580 పట్టాలు మంజూరు చేసినట్లు చెబుతున్నారు.. అయితే, ప్రస్తుతం ఆ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్న వారిలో అసలు లబ్ధిదారులు ఎంతమంది..? క్రయవిక్రయాల పేరుతో జరుగుతున్న వ్యవహారం సక్రమమేనా..? ప్రభుత్వ పట్టాల నిబంధనలు ఏం చెపుతున్నాయి..? పట్టాలు క్రయవిక్రయాలపై వర్తించే నిబంధనలు ఏమిటి..? అన్నది కీలక ప్రశ్నలు లేవనెత్తుతోంది.. పేదల స్థలాల్లో అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణాలు ఆందోళన కలిగిస్తోంది.. ముఖ్యంగా 120 గజాల విస్తీర్ణంలో 5 అంతస్తుల భవనం నిర్మాణాలు చేపట్టడంపైనే సిఎంసి కమిషనర్ ఆదేశాలు అమలు చేస్తున్నారా..? విస్మరిస్తున్నారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..



పెన్ పవర్

శుక్రవారం 9 అక్టోబర్ 2026 పెన్ పవర్ 3

పెన్ పవర్

తెలంగాణ రౌండప్

కూల్చినవి కట్టుకోవాలంటే..!

ఎవరికి ఎంత ఇవ్వాలి..?

-4లో

Hyderabad, Telangana, India

epaper.penpower.in | 2026-10-09 | Page: 1
For more details, visit epaper.penpower.in

## కూల్చివేసిన భవనం మళ్లీ ఎలా పూర్తయింది..?

అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టడం ఒక ఎత్తయితే, ఆ చర్యల తర్వాత కూడా నిర్మాణ పనులు తిరిగి కొనసాగకుండా చూడటం మరో కీలక బాధ్యత.. ముఖ్యంగా "సిఎంసి కమిషనర్" ఆదేశాల ఉద్దేశమే, ఎలాంటి అనుమతులు లేకుండా, నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు గుర్తించి, కూల్చివేతలతో పాటు తదుపరి నిర్మాణ కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని సిఎంసి కమిషనర్ ఆదేశాల ఉద్దేశం..! కానీ దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని అక్రమ నిర్మాణంపై కూల్చివేతలు చేపట్టినట్లు ప్రకటించిన తర్వాత కూడా నిర్మాణం పూర్తయిందనే ఆరోపణలు వినిపిస్తుండటం అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు రేకెత్తిస్తోంది.. కూల్చివేతల అనంతరం నిర్మాణదారుడు తిరిగి పనులు ప్రారంభించినట్లయితే, పనులు అడ్డుకోవడానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి.. పనులు నిలిపివేయాలన్న ఆదేశాల ఉల్లంఘనపై చట్టపరమైన చర్యలు చేపట్టారా..? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. నిజానికి నిర్మాణం తిరిగి పూర్తయినా అధికారులకు పట్టింపు లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. ఆగస్టు 27న చేపట్టిన కూల్చివేతలు ఉత్తుత్తివేనా అంటూ ప్రశ్నిస్తున్నారు..

## చర్యల ప్రెస్‌నోట్‌తోనే బాధ్యత ముగిసిందా..?

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్నట్లు మీడియాకు సమాచారం ఇవ్వడం, క్షేత్రస్థాయిలో ఉల్లంఘన పూర్తిగా ఆగిపోయేలా చూడటం రెండూ వేర్వేరు అంశాలు అయినప్పటికీ.. కూల్చివేతల ఫొటోలతో పత్రికా ప్రకటనలు వెలువడినంత మాత్రాన అక్రమ నిర్మాణం సమస్య పరిష్కారమైనట్లు కాదు. సంబంధిత భవనంపై తదుపరి చర్యలు తీసుకున్నారా..? నిర్మాణ పనులు నిలిచిపోయాయా..? మళ్లీ పనులు ప్రారంభమయ్యాయా..? భవనం ప్రస్తుతం ఏ స్థితిలో ఉంది..? అన్నది అధికారుల పర్యవేక్షణపై ఆధారపడి ఉంటుంది.. ఆగస్టు 27న కూల్చివేతలపై వార్త ప్రచురితమైనప్పటికీ, ఆ తర్వాత నిర్మాణం తిరిగి పూర్తయిందనే ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తేటతెల్లం అవుతుంది.. పత్రికల్లో వార్తా కథనం వచ్చిన తర్వాతైనా అధికారులు భవనాన్ని పరిశీలించారా..? నిర్మాణం కొనసాగుతున్నట్లు తెలిసినా పట్టించుకోలేదని పూర్తయిన అక్రమ నిర్మాణమే స్పష్టతను ఇస్తుందని ఆరోపణలు వస్తున్నాయి..

**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 25:**
అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అట్టహాసంగా అధికారులు విడుదల చేస్తున్న పత్రికా ప్రకటనలకు.. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతనే లేకపోతే..! ప్రజల్లో అనుమానాలు తలెత్తడం సహజం.. అలాంటి ఫొటోషూట్ చర్యలతో, దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం ప్రథమ స్థానం పొందింది అనడంలో అతిశయోక్తి కాదు.. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ సర్వే నంబర్ 576లోని, ఓ అక్రమ నిర్మాణం విషయంలో తేటతెల్లం అయిందని సర్వత్రా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. 120 గజాల స్థలంలో ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా చేపట్టినట్లు గుర్తించిన, జీ+5 బహుళ అంతస్తుల భవనం వ్యవహారం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారింది.. గత ఆగస్టు 27న (2026) ఈ నిర్మాణంపై దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేపట్టినట్లు ప్రకటించారు.. బ్రేకర్లతో స్లాబ్‌లను తొలగిస్తూ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.. అయితే, అప్పట్లో కూల్చివేతలపై 'పెన్ పవర్ దినపత్రిక'లో ముందే ఊహించి లేవనెత్తిన ప్రశ్నలకు బలం చేకూర్చేలా అధికారుల చర్యలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. కూల్చివేసినట్లు ప్రకటించిన అక్రమ నిర్మాణం తిరిగి పనులు కొనసాగించి, ప్రస్తుతం రంగులేసి పూర్తయిందనే ఆరోపణలు ఇప్పుడు తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది.. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్నామని ప్రకటించిన అధికారులు, అదే భవనం తిరిగి నిర్మాణం పూర్తి చేసుకునే పరిస్థితి ఏర్పడింది అంటే అర్థం..? ఇదంతా సంబంధిత అధికారులకు తెలియకుండా సాధ్యమేనా..? కూల్చివేతల అనంతరం నిర్మాణ పనులు కొనసాగుతున్న విషయాన్ని గుర్తించలేదా..?

ఒప్పందంలో భాగంగా గుర్తించినా పట్టించుకోలేదా..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. లేకపోతే కూల్చివేతలతోనే తమ బాధ్యత ముగిసిందని భావించారా..? ఈ ప్రశ్నలకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ సిఎంసి కమిషనర్, దుండిగల్ డిప్యూటీ కమిషనర్ సమాధానం చెప్పాలని పలువురు కోరుతున్నారు..

## ఆగస్టు 27న కూల్చివేతలు.. పెన్ పవర్ లేవనెత్తిన ప్రశ్నలు..!

బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని సర్వే నెంబర్ 576లో ప్రభుత్వ పథకం కింద పేదలకు కేటాయించిన, రెండు 60 గజాల స్థలాలు కలిపి మొత్తం 120 గజాల్లో ఐదు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టినట్లు దుండిగల్ మున్సిపల్ అధికారులు గుర్తించారు.. మొదట జీ+1 స్థాయిలో నిర్మాణం చేపట్టి, అనంతరం అదనంగా మరో నాలుగు అంతస్తులకు సంబంధించిన స్లాబ్‌లు వేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నిర్మాణానికి అవసరమైన అనుమతులు తీసుకోలేదని, ఆగస్టు 27నా అధికారుల పత్రికా ప్రకటనతో స్పష్టమవుతుంది.. సర్కిల్-59 డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఆగస్టు 27న టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.. చిన్న విస్తీర్ణంలో ఐదు అంతస్తుల నిర్మాణం చేపట్టడంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తప్పవని అధికారులు ప్రకటించినట్లు అప్పటి ప్రెస్‌నోట్‌లో దర్జాగా పేర్కొన్నారు.. అయితే, నాటి చర్యల సందర్భంగా పెన్ పవర్ దినపత్రిక "కూల్చివేతలా..? మళ్లీ కట్టుకోమని సంకేతాలా..?" అనే ప్రధాన శీర్షికతో అధికారుల చర్యల తీరుపై ప్రశ్నలు లేవనెత్తింది.. కేవలం బ్రేకర్లతో స్లాబ్‌లను పాక్షికంగా తొలగిస్తే సరిపోతుందా..? నిర్మాణం పూర్తిగా నిలిచిపోయేలా చర్యలు తీసుకుంటారా..? కూల్చివేతల తర్వాత మళ్లీ నిర్మాణ పనులు చేపట్టకుండా పర్యవేక్షణ ఉంటుందా..? అనే అంశాలను ప్రస్తావించి ప్రశ్నలు లేవనెత్తింది.. ఇప్పుడు అదే భవనం తిరిగి నిర్మాణం పూర్తి చేసుకోవడం గమనార్హం.. ఆగస్టులో లేవనెత్తిన ప్రశ్నలు అప్పట్లో అధికారులు ప్రకటించిన చర్యలు ఎంతవరకు అమలు జరిగాయి..? కూల్చివేతల అనంతరం భవన నిర్మాణం పూర్తయ్యే పరిస్థితి ఎలా ఏర్పడింది..? అన్నది తేలాల్సి ఉంది..

బౌరంపేట్‌లో అక్రమ భారీ షెడ్డు నిర్మాణం..



బౌరంపేట్ గ్రామ సమీపంలో 22-ఎ నిషేధిత భూమిలో అక్రమ షెడ్డు..



# భారీ అక్రమ షెడ్డుపై..! సంచలన ఆరోపణలు..!

- 22-ఎ నిషేధిత జాబితాలో భూమిగా..! అనుమతులు లేకుండానే భారీ షెడ్డు నిర్మాణం..?
- సర్వే నెంబర్ 653 నా..? 657/1, 658/1 నా..? షెడ్డుపై బోర్డు వివరాలతో మరిన్ని అనుమానాలు..!
- డిప్యూటీ కమిషనర్, టీపీఎస్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు శూన్యం..?
- 22-ఎ భూమిలో భారీ షెడ్డు..? అనుమతులు లేవు..? అధికారుల చర్యలూ లేవు..?
- సర్వే నెంబర్ల మాయాజాలంలో..? అక్రమ షెడ్డుకు అండదండలు ఎవరివి..?
- ఇనామ్ భూమిగా వివాదం..? అనుమతుల గందరగోళం.. అధికారుల నిర్లక్ష్యం..! అత్యంత ప్రమాదకరం..!
- సుమారు 1,800 గజాల్లో భారీ అక్రమ షెడ్డు.. 22-ఎ జాబితాలో భూమి ఉందంటూ స్థానికుల ఆరోపణలు..!
- ప్రభుత్వ భూమా..? ఇనామ్ భూమా..? తేల్చేదెవరు?
- సర్వే నెంబర్ 653పై ఆరోపణలు.. నిర్మాణ దారులు బోర్డుపై మాత్రం సర్వే నెంబర్ 657/1, 658/1 గా..!
- రెవెన్యూ--మున్సిపల్ శాఖలు సమన్వయంతో పరిశీలించి స్పష్టతను ఇవ్వాలని స్థానికుల డిమాండ్..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 25: ప్రభుత్వ భూమా..? ఇనామ్ భూమా..? 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్న స్థలమా..? అసలు ఆ భూమిలో భారీ షెడ్డు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా..? సుమారు 1,800 గజాల విస్తీర్ణంలో నిర్మించినట్లు చెబుతున్న భారీ షెడ్డుపై ప్రస్తుతం అనేక ప్రశ్నలు, సంచలన ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దుండిగల్ సర్కిల్-59 పరిధిలో, బౌరంపేట్ గ్రామ సమీపంలో ఉన్న ఈ షెడ్డు నిర్మాణం చుట్టూ అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది.. సాధారణంగా 1200 గజాలు దాటిన స్థలంలో షెడ్డును నిర్మించాలంటే, నిబంధనల ప్రకారం హెచ్ఎండీఏ అనుమతులు పొందే అవకాశం ఉన్నప్పటికీ, ఈ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ షెడ్డు నిర్మించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. మరోవైపు, షెడ్డుకు సంబంధించిన స్థలం దుండిగల్ గ్రామ సర్వే నెంబర్ 653 పరిధిలోకి వస్తుందని కొందరు పేర్కొంటుండగా, నిర్మాణదారులు షెడ్డుకు ఎదురుగా ప్రదర్శించిన బోర్డుపై సర్వే నెంబర్లు 657/1, 658/1గా ఉండటం మరిన్ని సందేహాలకు తావిస్తోంది.. ఎప్పుడూ లేనిది, ఎవ్వరూ పెట్టని బోర్డు పెట్టడం, అదే సమయంలో సంబంధిత సర్వే నెంబర్ వేరుగా ఉండటం అనుమానాలను రేకెత్తిస్తుంది.. ఒకవైపు నిర్మాణ అనుమతులపై స్పష్టత లేకపోవడం, మరోవైపు భూమి వర్గీకరణ, సర్వే నెంబర్లపైనా, భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి.. సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు..




షెడ్డు ఉన్న ప్రాంతం.. దుండిగల్ గ్రామ పరిధిలోని నిషేధిత భూములు..



విలేజ్ మ్యాప్‌లోనూ సర్వే నెంబర్ 653 ప్రభుత్వ భూమిగా..

## సర్వే నెంబర్లలో వ్యత్యాసమేంటి..?

వివాదాస్పద షెడ్డుకు సంబంధించిన భూమి దుండిగల్ గ్రామ సర్వే నెంబర్ 653 పరిధిలో ఉన్నట్లు,లొకేషన్ పరంగా ఆరోపణలు వ్యక్తమవుతుండగా.. సంబంధిత సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిగా 22-ఎ జాబితాలో ఉన్నట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి.. అయితే, షెడ్డు ముందు ఏర్పాటు చేసిన బోర్డుపై మాత్రం సర్వే నెంబర్లు 657/1, 658/1గా ప్రదర్శించడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.. ఈ రెండు వివరాల్లో ఏది అధికారిక భూ రికార్డులకు అనుగుణంగా ఉందో అధికారులు తేల్చాలి.. సంబంధిత సర్వే నంబర్లకు సంబంధించిన పహాణీలు, భూమి రికార్డులు, సర్వే మ్యాప్‌లు, హద్దుల వివరాలను పరిశీలించి, అవసరమైతే భూమిని పునఃసర్వే చేసి అసలు స్థలం ఏ సర్వే నంబర్‌లోకి వస్తుందో నిర్ధారించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.. కేవలం నిర్మాణం ముందు ప్రదర్శించిన బోర్డులోని వివరాల ఆధారంగా భూమిని ఖరారు చేయకుండా, అధికారిక రికార్డులు క్షేత్రస్థాయి పరిశీలనతో నిర్ధారించాలని స్థానికులు డిమాండ్.

## అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు శూన్యం..

ఈ షెడ్డుకు సంబంధించిన అంశాన్ని దుండిగల్ సర్కిల్-59 డిప్యూటీ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ సెక్షన్ (టీపీఎస్) అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.. నిర్మాణ అనుమతులు లేకపోగా, సర్వే నెంబర్లలో వ్యత్యాసం, భూమి 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు ఉన్నాయి..ఈ అక్రమ షెడ్డు వ్యవహారంలో అనేక కీలక అంశాలు తెరపైకి వచ్చినప్పటికీ, అధికారులు ఎందుకు స్పందించడం లేదు, ఏమైనా నాయకుల సిఫార్సులు ఉన్నాయా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..

FORM-II

PROFORMA FOR FURNISHING DETAILS OF PROPERTIES UNDER SECTION 22-A(1) (b) OF THE REGISTRATION ACT,1908 FOR PROHIBITION

| SL.No. | Name of District | Name of Mandal | Name of the Village/Town | Sy.No. & Sub Division No. (if any) | Town Sy.No. (If applicable) | House No. (If applicable) | Extent | State Govt. / Central Govt. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 31 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 637 | - | - | 11.08 | State Government |
| 32 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 638 | - | - | 5.34 | State Government |
| 33 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 639 | - | - | 11.17 | State Government |
| 34 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 640 | - | - | 9.21 | State Government |
| 35 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 651 | - | - | 7.25 | State Government |
| 36 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 652 | - | - | 10.00 | State Government |
| 37 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 653 | - | - | 13.11 | State Government |
| 38 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 684 | - | - | 425.24 | State Government |
| 39 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 688 | - | - | 6.33 | State Government |
| 40 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 688 | - | - | 6.34 | State Government |
| 41 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 689 | - | - | 6.02 | State Government |
| 42 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 689 | - | - | 6.01 | State Government |
| 43 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 696 | - | - | 1.03 | State Government |
| 44 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 703 | - | - | 6.27 | State Government |
| 45 | Medchal-Malkajgiri | Gandimaisamma Dundigal | Dundigal | 704 | - | - | 0.02 | State Government |

Tahsildar
Gandimaisamma Dundigal

Revenue Divisional Officer
Malkajgiri Division
Medchal-Malkajgiri District

Additional Collector
Medchal Malkajgiri District

District Collector
Medchal Malkajgiri

దుండిగల్ సర్వే నెంబర్ 653 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్నట్టు.. రెవెన్యూ రికార్డు..

# జేఎన్టీయూ నుంచి హైటెక్ సిటీ వరకు నాన్ స్టాప్ జర్నీ.. ఇక ట్రాఫిక్ లొల్లే ఉండదు!





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సిటీలో అత్యంత రద్దీ రూటయిన జేఎన్టీయూ–హైటెక్ సిటీ మార్గంలో వెళ్లే వాళ్లకు ఇది గుడ్ నరీ?యస్. ఇకనుంచి గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకునే పరిస్థితి ఉండదు. జేఎన్టీయూ నుంచి 15–20 నిమిషాల్లో సైబర్ టవర్స్ కు చేరుకోవచ్చు. అదెలాగంటారా..? సైబరాబాద్ పోలీసులు, అధికారులు చేస్తున్న ప్లాన్ గురించి తెలిస్తే.. హమ్మయ్య ట్రాఫిక్ లొల్లి తప్పిందిరాబాబూ అనుకుంటారు. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ జామ్‌ను తగ్గించి బస్సు ప్రయాణాన్ని వేగవంతం చేసేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, అధికారులు కలిసి 7 కిలోమీటర్ల కౌంటర్‌ఫ్లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ (బీఆర్‌టీ) పైలట్ ప్రాజెక్టును ప్రతిపాదించాయి.జేఎన్‌టీయూ -- హైటెక్ సిటీ -- రాయదుర్గం -- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కారిడార్‌లో ఈ ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. సాధారణ ట్రాఫిక్ దిశకు వ్యతిరేకంగా బస్సులు ప్రయాణించే ప్రత్యేక లేన్ ఏర్పాటు చేయడం దీని ప్రధాన లక్ష్యం. దీనివల్ల ట్రాఫిక్ క్యూల్లో బస్సులు చిక్కుకోకుండా ప్రయాణ సమయం తగ్గించవచ్చునని అధికారులు భావిస్తున్నారు.

**ఎలా పనిచేస్తుంది?**

సాధారణ బస్ లేన్‌లా కాకుండా, కౌంటర్‌ఫ్లో లేన్‌లో బస్సులు ఇతర వాహనాలకు వ్యతిరేక దిశలో ప్రయాణిస్తాయి. ఈ లేన్ బస్సులకు మాత్రమే కేటాయిస్తారు. కేవలం బస్సులే నడిచేలా ట్రాఫిక్ రిస్ట్రిక్షన్స్ ఉంటాయి. లేన్ మార్కింగ్‌లు, భద్రతా చర్యలు చేపడతారు. బస్సులు లేన్ లోకి ప్రవేశించి, బయటకు వెళ్లే పాయింట్లు, ముఖ్యంగా రాయదుర్గం మెట్రో స్టేషన్ జంక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కొత్త అడ్డంకులు ఏర్పడకుండా ట్రాఫిక్ కదలికలు, మెర్జింగ్ పరిస్థితులు పరిశీలిస్తున్నారు.

**ప్రస్తుత పరిస్థితి ఏంటి..?**

ప్రస్తుతం ఈ కారిడార్‌లో గంటకు సుమారు 15 బస్సులు నడుస్తున్నాయని టీజీఎస్‌ఆర్‌టీసీ అధికారులు తెలిపారు. అదనపు బస్సులు నడపవచ్చా అని అధ్యయనం చేస్తున్నారు. ఫౌండేషన్ ఫర్ రిసోర్సెస్ అండ్ ఇన్నోవేషన్స్ పాలసీ (ఎఫ్‌ఆర్‌ఐపీ), సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సమన్వయంతో నిర్వహించిన ట్రాఫిక్ అసెస్‌మెంట్‌లో రోడ్డు పక్కన పార్కింగ్, ఎన్‌క్రోచ్‌మెంట్లు, లేన్ డిసిప్లిన్ లేకపోవడం, అనధికారిక స్టాప్‌లు, జంక్షన్ సమస్యలు ప్రధాన కారణాలుగా గుర్తించారు. బస్ బేస్, షెల్టర్లు, ఫుట్‌పాత్‌లు, పాదచారుల సౌకర్యాలు సరిపడా లేవని కూడా తేలింది.మెక్సికో సిటీ మెట్రోబస్ వంటి అంతర్జాతీయ బీఆర్‌టీ వ్యవస్థల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, సాధారణ కర్బ్–సైడ్ బస్ లేన్లు, బస్ స్టాప్‌లు, పాదచారుల సౌకర్యాల మెరుగుదలను కూడా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ట్రయల్ ప్లానింగ్ దశలోనే ఉంది.

# చెన్నూరును రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా: మంత్రి వివేక్ వెంకటస్వామి




**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంతో పాటు యువత, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలోని సమ్మక్క సారలమ్మ మహిళా భవనాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి, మీబో సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలపై మాట్లాడారు.

**మహిళలకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ**

మహిళా సంఘాల సభ్యులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ అందించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా సహకరిస్తామని మంత్రి తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు అందుబాటులో ఉన్న శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**యువతకు జర్మన్ భాషలో శిక్షణ**

మందమర్రిలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా యువతీ యువకులకు జర్మన్ భాషలో శిక్షణ అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీనివల్ల భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.చెన్నూరు నియోజకవర్గంలో మరిన్ని శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివేక్ వెంకటస్వామి వివరించారు.

**కేసీఆర్ పాలనపై మంత్రి విమర్శలు**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శలు చేశారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్లే తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిందని ఆరోపించారు. సుమారు రూ.1.50 లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని వ్యాఖ్యానించారు.
ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు 22 ఎకరాల భూమి ఉండేదని, ప్రస్తుతం ఎర్రవెల్లిలో 300 ఎకరాల భూములు ఎలా వచ్చాయో తెలంగాణ

ప్రజలకు వివరించాలని మంత్రి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని పేర్కొన్నారు.

**ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

చెన్నూరు నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా యువతకు శిక్షణ అందించడం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా స్థానికంగా ఉపాధిని పెంచేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# పసిఫిక్‌లో 30 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు! ప్రపంచానికి పొంచి ఉన్న ముప్పు

**హైదరాబాద్ పెన్ పవర్:** పసిఫిక్ మహాసముద్రం అగ్నిగుండంలా మండుతోంది. భూమధ్యరేఖ సమీపంలో సముద్ర గర్భం నుంచి ఎగసిపడుతున్న వేడి.. భూగోళం ఊపిరి తిత్తులను దహించివేసేందుకు సిద్ధమవుతోంది. 30 డిగ్రీల సెల్సియస్ అంచును దాటిన ఆ నీటి ఉష్ణోగ్రతలు కేవలం వాతావరణ హెచ్చరికలు మాత్రమే కాదు... కోట్లాది మంది రైతన్నల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న భయాందోళనలు.. మాడు పగిలే ఎండలు, ఎండిపోయే చేన్లు, దాహంతో అల్లాడే ఊళ్లు... రాబోయే రోజుల్లో 'ఎల్‌నినో' ఎలాంటి ప్రళయాన్ని మోసుకొస్తుందోనన్న దిగులు ఇప్పుడు జగత్తును వెంటాడుతోంది. ప్రకృతి ప్రకోపానికి మనిషి జీవనం చిత్తవుతుందా? వర్షపు చుక్క కోసం ఆకాశం వైపు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూడాల్సిన దుస్థితి రానుందా? అన్న ఆవేదన ప్రతి ఒక్కరినీ ఉలిక్కిపడేలా చేస్తోంది..

ప్రపంచ వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పసిఫిక్ మహాసముద్రంలోని భూమధ్యరేఖ సమీప ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరినట్లు సమాచారం. ఈ నెల 22న అక్కడ ఉష్ణోగ్రతలు తొలిసారిగా 30 డిగ్రీల సెల్సియస్‌ను దాటినట్లు అమెరికాకు చెందిన ఎన్.ఓఏఏ డేటా పేర్కొన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిణామం కేవలం సముద్రానికే పరిమితమైనది కాదు. ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం, వ్యవసాయం, నీటి లభ్యత, ఉష్ణోగ్రతలపై దీని ప్రభావం ఎలా ఉండబోతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**సముద్రంలో పెరుగుతున్న వేడి.. ఎందుకీ ఆందోళన?**

సాధారణంగా సముద్రాలు భూమిపై ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే సముద్ర ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కినప్పుడు వాతావరణ వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకోవచ్చు. సముద్రం నుంచి వాతావరణంలోకి వెళ్లే తేమ పెరగడం, గాలుల దిశల్లో మార్పులు, మేఘాలు ఏర్పడే ప్రాంతాల్లో తేడాలు వంటి పరిణామాలు సంభవించవచ్చు.పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం ఎల్‌నినో పరిస్థితులతో ముడిపడి ఉంటాయి.. అయితే ఒక ప్రాంతంలో ఉష్ణోగ్రత 30 డిగ్రీలు దాటిందనే ఒక్క అంశంతోనే ఎల్‌నినో తీవ్రతను నిర్ధారించలేం. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల సగటులు, వాటిలో కొనసాగుతున్న మార్పులు, వాతావరణ గాలుల పరిస్థితులను కలిపి ఈ ఎఫెక్ట్ పడుతుంది.

**ఎల్‌నినోతో వర్షాలకు బ్రేక్ పడుతుందా?**

ఎల్‌నినో అనేది భూమధ్యరేఖ సమీపంలోని మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్ర జలాలు సాధారణం కంటే వేడెక్కే వాతావరణ స్థితి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా వాతావరణ ప్రసరణలో మార్పులు సంభవిస్తాయి. ఫలితంగా కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉండగా మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడవచ్చు. భారత్‌లో ఎల్‌నినో ప్రభావం గురించి ఆందోళనకు ప్రధాన కారణం నైరుతి రుతుపవనాలు. గతంలో కొన్ని ఎల్‌నినో సంవత్సరాల్లో రుతుపవనాల వర్షపాతం బలహీనపడిన సందర్భాలు ఉన్నాయి. అయితే ప్రతి ఎల్‌నినో సమయంలోనూ భారత్‌లో కరవు ఏర్పడుతుందని చెప్పలేం. హిందూ మహాసముద్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ గాలులు, ఇతర సహజ విషయాలు కూడా వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి.

**వ్యవసాయం, తాగునీటిపై ప్రభావం ఎంత?**

వర్షపాతం తగ్గడం, ఎండలు తీవ్రం కావడం వంటి పరిస్థితులు ఒకేసారి ఎదురైతే వ్యవసాయ రంగం ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. విత్తనాలు వేసే సమయం మారడం, పంటలకు నీటి అవసరాలు పెరగడం, భూగర్భ జలాలపై ఒత్తిడి అధికమవడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే ప్రాంతాల్లో రైతులు వాతావరణ పరిస్థితులను నిశితంగా గమనించాల్సిన అవసరం ఉంటుంది. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గితే తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే ఈ పరిణామాల తీవ్రత స్థానిక వర్షపాతం, నీటి నిర్వహణ, పంటల రకాలు తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**ఉష్ణోగ్రతలు పెరిగితే వడగాలుల ముప్పు?**

సముద్రాలు అధిక వేడిని గ్రహించి నిల్వ చేసుకుంటాయి. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు దీర్ఘకాలం అధికంగా కొనసాగితే సముద్ర జీవావరణ వ్యవస్థలపైనా ప్రభావం పడవచ్చు. మరోవైపు, ప్రపంచ ఉష్ణోగ్రతలు ఇప్పటికే పెరుగుతున్న నేపథ్యంలో ఎల్‌నినో వంటి సహజ వాతావరణ విషయాలు ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలను మరింత పెంచే పరిస్థితులను సృష్టించవచ్చు. అయితే పసిఫిక్‌లో ఉష్ణోగ్రతలు పెరిగినంత మాత్రాన ప్రతి దేశంలోనూ వడగాలులు, కరవు తప్పనిసరిగా ఏర్పడతాయని భావించకూడదు. ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రభావం ఉంటుందో అంచనా వేయడానికి సమయం పడుతుంది.

**ముందస్తు జాగ్రత్తలే కీలకం**

సముద్ర ఉష్ణోగ్రతల్లో వస్తున్న మార్పులను వాతావరణ శాస్త్రవేత్తలు నిరంతరం పరిశీలించడం కీలకం. రుతుపవనాల అంచనాలు, వర్షపాతం పరిస్థితులు, ఉష్ణోగ్రతల హెచ్చరికలను ప్రభుత్వాలు, రైతులు, ప్రజలు గమనించాలి. నీటి సంరక్షణ, పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై ముందుగానే దృష్టి పెట్టడం వల్ల నష్టాలను తగ్గించవచ్చు. పసిఫిక్ మహాసముద్రంలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు ప్రపంచ వాతావరణ వ్యవస్థలో మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉండబోతోంది? భారత రుతుపవనాలపై ఎలాంటి ప్రభావం చూపనుంది? కరవు, ఎండల ముప్పు ఎంతవరకు పెరగవచ్చు? అనే ప్రశ్నలకు రాబోయే రోజుల్లో వెలువడే అధికారిక వాతావరణ అంచనాలు మరింత స్పష్టతనివ్వనున్నాయి.

# సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు.. రంగంలోకి సీఐడీ..14 మంది మిల్లర్లు అరెస్ట్

-3 పేజీ తరువాయి

దొడ్డు బియ్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

**16 రైస్ మిల్లులపై ఆరోపణలు**

నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులపై అక్రమాల ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. ఈ మిల్లుల నుంచి ఎఫ్‌సీఐకి 3,385.820 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం సరఫరా చేసినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం కారణంగా బోనస్ రూపంలో ప్రభుత్వానికి సుమారు రూ.1.69 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు.మరోవైపు, 45,414.833 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ కోసం కేటాయించిన వ్యవహారం కూడా విచారణలో ఉన్నట్లు సమాచారం. ఈ కేటాయింపులకు సంబంధించి బోనస్ పరంగా సుమారు రూ.242 కోట్ల మేర ఆర్థిక ప్రభావం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ మొత్తానికి సంబంధించిన తుది ఆర్థిక నష్టం ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది.సివిల్ సప్లైస్ అధికారుల జోక్యంతో తదుపరి నష్టం జరగకుండా నివారించినట్లు సమాచారం. ధాన్యం కేటాయింపులు, బియ్యం నాణ్యత, సరఫరా రికార్డులు, బోనస్ చెల్లింపులకు సంబంధించిన అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారంలో ఇప్పటివరకు మూడు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు ప్రకటించారు. అలాగే 14 మంది మిల్లర్లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. సన్న రకం ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించి, ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు లభించే బియ్యాన్ని సేకరించి ఎఫ్‌సీఐకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ ఆరోపణల వెనుక మిల్లర్ల పాత్రతో పాటు అధికారుల ప్రమేయం ఏమైనా ఉందా, ధాన్యం కేటాయింపులు, బియ్యం సరఫరాలో కుట్ర జరిగిందా అనే కోణాల్లోనూ సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.ధాన్యం కేటాయింపుల నుంచి బియ్యం సరఫరా వరకు జరిగిన ప్రక్రియలో నిబంధనలు పాటించారా? సన్న బియ్యం పేరుతో దొడ్డు బియ్యం సరఫరా జరిగిందా? ప్రభుత్వ బోనస్‌ను దుర్వినియోగం చేశారా? అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## యూనిక్ కంపెనీ పెట్టుబడుల మోసం.. కరీంనగర్ లో రూ.28 కోట్ల వరకు టోకరా?

-3 పేజీ తరువాయి

పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, హోటల్ ప్యాకేజీల పేరుతో ప్రజలను ఆకర్షించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏజెంట్లు, ప్రాంతీయ ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరించిన వ్యక్తుల ద్వారా పలు జిల్లాల్లో పెట్టుబడులు సేకరించినట్లు పోలీసులు గుర్తించారు.కరీంనగర్ జిల్లాలో ఈ వ్యవహారానికి సంబంధించి సుమారు రూ.26 కోట్ల నుంచి రూ.28 కోట్ల వరకు మోసం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో అంచనా వేసినట్లు సమాచారం.2019లో వివిధ పెట్టుబడి పథకాల గడువు ముగిసినప్పటికీ, పెట్టుబడిదారులకు వారి సొమ్మును తిరిగి చెల్లించలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. అనంతరం కోవిడ్ కారణంగా నష్టాలు వచ్చాయనే పేరుతో 2020లో కంపెనీ కార్యకలాపాలను నిలిపివేసినట్లు సమాచారం.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొంటున్న రాజ్ కుమార్ కైలాష్ రాయ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.ప్రస్తుతం ఆయన ఆదిలాబాద్ జైలులో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ కేసుకు సంబంధించి గుడిపాటి గాంధీ, మాకలసోంపల్లి కరియప్ప, ఉల్లిగడ్డల సంగప్ప, కొమిరె భూమా గౌడ్, యేదెల్ల రమేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ పెట్టుబడుల పథకాలలో డబ్బులు పెట్టి నష్టపోయిన బాధితులు తమ సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా కరీంనగర్ క్రైమ్ కంట్రోల్ సెల్ (సీసీఎస్)లో ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## చిల్లర కోసం గొడవ.. కదులుతున్న బస్సులోంచి కండక్టర్‌ను తోసేసిన మహిళ



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రయాణికురాలితో చిల్లర కోసం జరిగిన గొడవ ఓ మహిళా కండక్టర్ ప్రాణాల మీదకు తెచ్చిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. మిట్టగూడెంకు చెందిన ఓ ప్రయాణికురాలు.. మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న మణుగూరు ఆర్టీసీ డిపోనకు చెందిన పల్లె వెలుగు బస్సు ఎక్కారు. ఆమెతో పాటు ఉన్న బాలుడికి టికెట్ తీసుకోవాలని మహిళా కండక్టర్ సూచించారు.

**గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కిడ్నాప్.. కత్తితో బెదిరించి సంతకాలు**

అందుకు నిరాకరించిన ప్రయాణికురాలు.. కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం బాలుడికి టికెట్ తీసుకునేందుకు అంగీకరించిన ప్రయాణికురాలు కండక్టర్‌కు డబ్బులు ఇచ్చారు. టికెట్ ఇచ్చి దిగేటప్పుడు మిగిలిన చిల్లర తీసుకోవాలని కండక్టర్ చెప్పగా.. అలా కుదరదని, ఇప్పుడే చిల్లర ఇవ్వాలని ప్రయాణికురాలు వాగ్వాదానికి దిగారు. ఈలోగా మిట్టగూడెం స్టాప్ రాగానే ఆమె బస్సు దిగడానికి ప్రయత్నించారు. వాగ్వాదం నేపథ్యంలో మహిళా కండక్టర్ ఆమెను అదే బస్సులో అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడానికి ప్రయత్నించారు. బస్సును ముందుకు నడపాలని డ్రైవర్‌కు సూచించారు. ఈ దశలో ఆ ప్రయాణికురాలు ఆమెను నెట్టివేయడంతో కదులుతున్న బస్సు వెనుక చక్రాల కింద పడిపోయారు. దీంతో ఆమె కాలికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ఎల్లయ్య తెలిపారు.

## గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవాలి

**అధికారులకు మంత్రి తుమ్మల సూచన**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎల్‌నినో నేపథ్యంలో గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవాలని, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. ఉమ్మడి ఖమ్మంతోపాటు సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు తాగునీరు అందించేలా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాల్ని వేసి నీరు నిల్వ చేయడానికి ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. మీటరు ఎత్తువరకు బస్తాల్ని మేటవేసి టీఎంసీ నీటిని నిల్వచేస్తామని, అవకాశముంటే మరో అర టీఎంసీ నిల్వచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను ఆదివారం ఆయన పరిశీలించారు. అధికారులతో కలిసి పడవలో వెళ్లి నీటినిల్వ సామర్థ్యం పెంపు పనుల పురోగతిని పరిశీలించారు. పనుల్ని 15 రోజుల్లోగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.అనంతరం విలేకరులతో మాట్లాడారు. “ఎల్‌నినోను తక్కువగా అంచనా వేయొద్దు. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సమస్య ఉంది. 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముంది. వ్యవసాయం, ప్రజారోగ్యంపై ప్రభావం పడుతుంది. రైతులు అప్రమత్తంగా ఉండాలి. ప్రజల్ని భయపెట్టడానికో, ఆందోళనకు గురిచేయాలనో ఇవన్నీ చెప్పట్లేదు. పరిస్థితుల్ని తట్టుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. మంచినీటి కొరత లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. సీఎం, నీటిపారుదలశాఖ మంత్రితో 'దుమ్ముగూడెం' గురించి మాట్లాడిన వెంటనే పనులు మొదలుపెట్టాం” అని మంత్రి తుమ్మల వివరించారు.

# ఎదులాపురం చెరువు ఆక్రమణలు తొలగించి తాగునీటి పథకాన్ని పునరుద్ధరించాలి

**మంత్రి పొంగులేటికి సీపీఐ 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు వినతి**



**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 25:** ఎదులాపురం చెరువు ఆక్రమణలను తొలగించి, మున్సిపాలిటీతో పాటు ఖమ్మం రూరల్ మండల ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు రక్షిత మంచినీటి పథకాన్ని పునరుద్ధరించాలని సీపీఐ 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పర్యటనకు వచ్చిన మంత్రికి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దండి రంగారావు మాట్లాడుతూ సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎదులాపురం ఈదుల చెరువు ఆక్రమణలకు గురికావడంతో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. దీంతో మున్సిపాలిటీతో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలకు తాగునీరు అందించేందుకు సుమారు రూ. 10 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకానికి నీరు అందకపోవడంతో అది నిలిచిపోయిందని వివరించారు. చెరువు ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యం పెంపు వంటి చర్యలు చేపట్టాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చెరువును నీటితో నింపే అవకాశాలను అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులో తగినంత నీరు నిల్వ ఉంటే రక్షిత మంచినీటి పథకాన్ని తిరిగి ప్రారంభించి, పరిసర గ్రామాల ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకొని అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని దండి రంగారావు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ తెలిపారు.

# బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం





**ఎల్బీనగర్, పెన్ పవర్ అక్టోబర్ 25:** రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, నవదీప ఫౌండేషన్ సహకారంతో బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, ఇతర అవసరార్థులు కలిపి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఆకలితో బాధపడుతున్న పేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వచ్ఛంద సేవకులు పాల్గొని భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు ముందుకు రావాలని కోరారు. మరింత మంది సహకరిస్తే అవసరమైన వారికి విస్తృతంగా సేవలందించవచ్చని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

# "దయచేసి రిటర్న్ వద్దు సార్".. ఫ్లిప్‌కార్ట్ కస్టమర్‌ను వేడుకున్న సెల్లర్!

**ఎల్బీనగర్, పెన్ పవర్ అక్టోబర్ 25:** ఆన్‌లైన్ షాపింగ్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో ఓ కస్టమర్‌కు వింత అనుభవం ఎదురైంది. తాను ఆర్డర్ చేసిన టీ-షర్ట్ పార్శిల్‌లో, విక్రయదారుడు రాసిన ఓ అభ్యర్థన లేఖ చూసి అతను ఆశ్చర్యపోయాడు. ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే, కల్పేష్ అనే ఓ నెటిజన్ ఫ్లిప్‌కార్ట్‌లో టీ-షర్ట్ ఆర్డర్ చేశాడు. పార్శిల్ ఓపెన్ చేయగా, అందులో టీ-షర్ట్‌తో పాటు ఓ చేతిరాత నోట్ ఉంది. దానిపై, "దయచేసి ఈ ప్రొడక్ట్ రిటర్న్ చేయొద్దు సార్. నేను ఇప్పటికే నష్టాల్లో ఉన్నాను... దయచేసి రిటర్న్ వద్దు" అని రాసి ఉంది. ఈ నోట్‌ను ఫోటో తీసి కల్పేష్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్ అయింది. ఈ పోస్ట్‌పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. చాలా మంది చిన్న విక్రయదారుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో రిటర్న్‌ల వల్ల అయ్యే అధిక ఖర్చులు, ఫీజుల భారం చిన్న వ్యాపారులపైనే పడుతుందని పలువురు కామెంట్ చేశారు. కొందరు కస్టమర్లు వాడిన వస్తువులను కూడా రిటర్న్ చేస్తుండటంతో తాము నష్టపోతున్నామని విక్రయదారులు వాపోతున్నట్లు చర్చ జరుగుతోంది. కొందరు దీన్ని సరదాగా తీసుకున్నప్పటికీ, చాలామంది ఇది విక్రయదారుడి ఆర్థిక ఇబ్బందులకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఏదేమైనా, ఈ చిన్న లేఖ ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న సవాళ్లను, ముఖ్యంగా రిటర్న్‌ల సమస్యను మరోసారి వెలుగులోకి తెచ్చింది.

# ఏదులాపురంను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**ఇప్పటికే రూ.75.50 కోట్ల నిధులు మంజూరు. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 25:** ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మద్దులపల్లి నుంచి గొల్లగూడెం రోడ్డు వరకు రూ. 38 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నాలుగు లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్, సీసీ డ్రైన్ల పనులతో పాటు రూ. కోటి వ్యయంతో చేపట్టిన జంక్షన్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గి, మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 75.50 కోట్ల నిధులు మంజూరు చేశామని, సుమారు రూ. 100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. రహదారులు, డ్రైనేజీలు, జంక్షన్ల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి, ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లి పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు అందిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో నీటి లభ్యతపై అనిశ్చితి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమరెడ్డి హాజరు**



**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 25:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పాలేరు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని సోమవారం, అక్టోబర్ 26న మధ్యాహ్నం 3 గంటలకు ఖమ్మంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు వీరితో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలు, ఓటర్లను సమన్వయం చేసుకోవడం, ఎన్నికల నిర్వహణలో పార్టీ శ్రేణుల పాత్ర, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్

అధ్యక్షులు, డివిజన్ కౌన్సిలర్లు బీఎల్‌ఏలు, పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన సన్నాహాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమావేశానికి సమయానికి చేరుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

**ఖమ్మం రూరల్ మండలంలో బీసీ హక్కుల సాధన సమితి మహాసభ**

**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 25:** ఖమ్మం రూరల్ మండలంలో ఈరోజు బీసీ హక్కుల సాధన సమితి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన అవకాశాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు. మహాసభలో దండి సురేష్, మహమ్మద్ మౌలానా మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని, తమ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో కృషి చేయాలని సూచించారు. సమాజంలో బీసీలకు న్యాయమైన గుర్తింపు, సమాన అవకాశాలు లభించేలా ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మహాసభలో బీసీల




హక్కులు, వారి అభివృద్ధి, సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు బీసీల సంక్షేమం అభ్యున్నతి లక్ష్యంగా సమితి ఆధ్వర్యంలో మరింత చురుకుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు




# కళాకారుల సమస్యలను పరిష్కరించాలి: జంగిలి విష్ణు వర్ధన్

**ఇబ్రహీంపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 25):** అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా కళాకారుల సమస్యలను ప్రభుత్వం, సమాజం గుర్తించి తక్షణమే ఆదుకోవాలని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, ఫోక్ సింగర్ జంగిలి విష్ణు వర్ధన్ విజ్ఞప్తి చేశారు. కళాకారులు ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి కొరత, వైద్య సదుపాయాల లేమి, గుర్తింపు కార్డులు లేకపోవడం, వృద్ధాప్య పెన్షన్ల జాప్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కళాకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యతతో పాటు కనీస గౌరవ వేతనం కల్పించాలని కోరారు.

నిరుపేద కళాకారులకు ఉచిత ఆరోగ్య బీమా, సొంత ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, వృద్ధ కళాకారులకు పెన్షన్ పెంపు వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాకారులు బతికితేనే కళలు, సంస్కృతి సజీవంగా ఉంటాయని, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని జంగిలి విష్ణు వర్ధన్ కోరారు.

# విశాఖ మేయర్ సీటు...ఇద్దరి మధ్యనే పోటీ !




విశాఖ మేయర్ పదవి కోసం పోటీ పడుతూ ఎన్నికల 15 మంది అభ్యర్థులు ఉన్నారని ఎన్నికల అధికారులు తుది జాబితాను విడుదల చేశారు. మేయర్ పదవి పోటీకి మొత్తం 29 నామినేషన్లు స్వీకరించగా అందులో 8 నామినేషన్లు తిరస్కరించారు. ఇక మిగిలిన 21 నామినేషన్లు సక్రమంగా ఉండగా అక్టోబర్ 21న నామినేషన్ ఉపసంహరణలో ఆరుగురు సభ్యులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో చివరికి మేయర్ పదవి పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ఆదివారం ప్రకటించారు. అలా 15 మంది అభ్యర్దులు ఉన్నారు.

**వీరంతా పోటీలో :**

జీవీఎంసీ మేయర్ ఎన్నికలకు పోటీలో నిలిచిన 15 మంది అభ్యర్థుల వివరాలు చూస్తే . బహుజన సమాజ్ పార్టీ నుండి కరణం కీర్తన గ్రేస్ కాంగ్రెస్ పార్టీ నుంచి దేవర నాగ సునందా దేవి, టీడీపీ నుంచి ముక్కా శ్రావణి, వైసీపీ నుంచి వరుదు కళ్యాణి, భారత చైతన్య యువజన పార్టీ నుండి నమ్మి భవాని ఉన్నారు ఇండిపెండెంట్లు గా 11 మంది ఉంటే ఫ్రాన్సినమ్మ అత్తిలి, గొంప వెంకట పద్మావతి, శైలజ తలుపుల, ప్రియాంక దండి, పకృతి దేవిక, బోర సంతోషి, లిఖిత, వాడ్రాసి శాంతి కుమారి, వియ్యపు ఉమ, షేక్ దౌలత్ ఉన్నీసా మేయర్ సీటు కోసం పోటీ పడుతున్నారు. ఇక ప్రధాన పార్టీల నుంచి నామినేషన్లు దాఖలు చేసిన వారు ఉపసంహరించుకున్నారు.

**కూటమి వర్సెస్ వైసీపీ :**

పోటీలో 15 మంది కనిపిస్తున్నా అసలైన పోరు మాత్రం కూటమి వైసీపీల మధ్యనే ఉండబోతోంది. ఈ రెండు పార్టీలకే 120 వార్డులలో కార్పొరేటర్లు ఉన్నారు. అలాగే పార్టీలకు సంస్థాగతంగా బలం ఉంది. దాంతో పాటు గతంలో వైసీపీ గెలిచింది. ఈసారి కూడా గెలవాలని పోటీ పడుతోంది. నాలుగు దశాబ్దాల తరువాత టీడీపీ మేయర్ సీటుకు దక్కించుకోవాలని పట్టుదలగా ఉంది. 1987లో ప్రత్యక్ష ఎన్నికల్లోనే టీడీపీ మేయర్ సీటుని దక్కించుకుంది అని ఆ పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు.

**టీడీపీకి అనుకూలతలు :**

ఇదిలా ఉంటే టీడీపీ కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. అంతా కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారు. దాంతో పాటు విశాఖ అంటేనే టీడీపీకి కంచుకోట అన్నది తెలిసిందే. దాంతో ఆ పార్టీకి అదే సానుకూల అంశం అవుతుందని అంటున్నారు. దాంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖకు చేసిన అభివృద్ధి గురించి కూడా ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ఎమ్మెల్యేలు ఎంపీలు అంతా కూటమికే ఉండడం మరో అదనపు బలంగా ఉంది అని అంటున్నారు.

**వైసీపీ ఆశలు :**

అయితే రెండున్నరేళ్ల కాలంలో కూటమి మీద ప్రజలలో వ్యతిరేకత బాగా ఉందని వైసీపీ భావిస్తోంది. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని విశాఖకు గతంలో లేని విధంగా తాగు నీటి కష్టాలు వచ్చాయని వైసీపీ ప్రచారం చేస్తోంది. విశాఖను వైసీపీ హయాంలోనే తాము అభివృద్ధి చేశామని చెబుతోంది. వైసీపీకి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అభ్యర్ధిత్వం సానుకూలంగా ఉంది. ఆమె అందరికీ పరిచయం ఉన్న వారు కావడం వాగ్దాటి అన్నది మేయర్ మెటీరియల్ గా జనాలు భావించే అవకాశం ఉందని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. కూటమిలో అనైక్యత అసంతృప్తి చాలా చోట్ల ఉందని అది తమకు అనుకూలిస్తుందని కూడా వైసీపీ భావిస్తోంది. మొత్తం మీద అయితే టీడీపీ కూటమి వర్సెస్ వైసీపీగానే పోటీ సాగనుంది అని అంటున్నారు.

# చిన్న శ్రీను కూతురు కులం మీద వివాదం...వైసీపీ లాజిక్ పాయింట్ !



కీలకమైన విజయనగరం జిల్లా పరిషత్ ఎన్నికల వేళ వైసీపీ కీలకమైన పాయింట్ తో ముందుకు వచ్చింది. అది కూడా నిన్నటిదాకా వైసీపీలో ఉండి టీడీపీ వైపు వెళ్ళిన చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర కులం గురించి కీలక పాయింట్ నే పట్టుకుని వైసీపీ కరెక్ట్ టైం లో గట్టిగానే టార్గెట్ చేసింది. ఆమెది బీసీ సామాజిక వర్గం కాదని కొత్త విషయాన్ని వైసీపీ బయటపెడుతోంది. ఆమె ఓసీ అని అగ్ర వర్ణానికి చెందిన వారు అని వైసీపీ వాదిస్తోంది. దాంతో సిరి జెడ్పీటీసీ నామినేషన్ ఇపుడు రసకందాయంలో పడింది.

**చట్టపరమైన ఆధారాలు :**

ఇదిలా ఉంటే సిరి సహస్ర విజయనగరం జిల్లా పీఠం మీద గురి పెట్టిన సంగతి తెలిసిందే. అందుకే ఆమె జెడ్పీటీసీ ఎన్నికల్లో రెండు చోట్ల నుంచి పోటీ చేస్తోంది. అందులో ఒకటి బొబ్బిలి అసెంబ్లీ నియోజకర్గం తెర్లాం మండలం జెడ్పీటీసీగా ఆమె బరిలో ఉన్నారు. ఈ మేరకు ఆమె నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఆమె పోటీ చేస్తున్న జెడ్పీటీసీ సీటు బీసీ సామాజిక వర్గానికి కేటాయించినది కావడంతో వైసీపీ ఒక లాజిక్ పాయింట్ తో ఆమెను ఇరుకున పెడుతోంది. ఆమె అసలు బీసీనే కాదని వైసీపీ కొత్త వాదన చేస్తోంది. ఆమె అగ్ర వర్ణానికి చెందిన వారని చట్టాప్రమైన ఆధారాలు లేకుండా ఒక బీసీ రిజర్వేషన్ కింద ఉన్న సీటులో ఓసీ అభ్యర్థిగా ఆమె ఎలా నామినేషన్ దాఖలు చేస్తారు అని వైసీపీ ప్రశ్నిస్తోంది.

**జైన్ మతానికి అంటూ :**

ఇక సిరి సహస్ర పుట్టు పూర్వోత్తరాలను కూడా వైసీపీ బయటపెట్టింది. ఆమె అసలు పేరు సిరి సహస్ర కాదని ముస్కాన్ జైన్ అని, ఆమె రమేష్ కుమార్ జైన్ కుమార్తె అని స్పష్టం చేశారు. ఏపీలో జైన సామాజిక వర్గాన్ని బీసీ జాబితాలో చేర్చలేదని వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. ఇక చిన్న శ్రీను సునీత దంపతులు సిరి సహస్రను దత్తత తీసుకున్నారు అని కూడా వివరించారు. ఇక సిరి సహస్రకు జన్మతః వచ్చిన కులం హోదా ఎప్పటికీ మారదని వైసీపీ నేతలు పేర్కొంటూ దానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను సైతం ఉదహరించారు. ఈ మేరకు సిరి సహస్ర కులం విషయంలో విజయనగరం జిల్లా రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా వైసీపీ తమ ఫిర్యాదులను సమర్పించింది.

**అన్ని ఉల్లంఘనలే అంటూ :**

సిరి సహస్ర తన కులం తూర్పు కాపు అని దాఖలు చేశారని అది చట్ట ప్రకారం చెల్లదని ఆమెకు బీసీ రిజర్వేషన్ వర్తించదని కూడా వైసీపీ నేతలు పేర్కొన్నారు. అంతే కాదు ఆమె నామినేషన్ డిపాజిట్ మొత్తం చెల్లించడంలో కూడా నిబంధనలను ఉల్లంఘించారని వైసీపీ ఆరోపిస్తోంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనలోని హ్యాండ్‌బుక్ ఛాప్టర్ 5 అలాగే రూల్ 2 (ఐ) ప్రకారం ఓసీ అభ్యర్థులు ఆరు వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉండగా తాను బీసీ అభ్యర్థిగా పేర్కొంటూ మజ్జి సిరి కేవలం మూడు వేల రూపాయలు మాత్రమే చెల్లించారని వైసీపీ నేతలు తమ ఫిర్యాదులో తెలిపారు.

**తిరస్కరించాలని :**

అందువల్ల సిరి సహస్ర నామినేషన్ ని తిరస్కరించాలని వైసీపీ నేతలు కోరారు. బీసీ సీటులో ఓసీ కి చాన్స్ ఇవ్వ కూడదని, ఆమె సమర్పించిన కుల ధృవీకరణ పత్రాలు ప్రామాణికంగా పరిగణించి పోటీకి అనుమతించకూడదని రిటర్నింగ్ అధికారిని వైసీపీ నేతలు కోరారు. అంతే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ అయిన స్థానాల విషయంలో అర్హులైన అభ్యర్థుల హక్కులు దెబ్బతినకుండా చూడాలని ఈ విషయంలో కచ్చితంగా చట్టబద్ధంగా వ్యవహరించాలని వైసీపీ నేతలు విజ్ఞప్తి చేశారు.

**కీలక సమయంలో :**

వైసీపీ సరైన సమయంలో చేసిన ఈ ఫిర్యాదు విజయనగరం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. సిరి సహస్ర నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ అంటున్నారు. దీంతో ఇపుడు ఈ కీలకమైన వ్యవహారంపై రిటర్నింగ్ అధికారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సర్వత్రా చర్చనీయాంశమైంది. ఒకవేళ ఆమె నామినేషన్ ని ఎన్నికల అధికారి తిరస్కరిస్తే ఆమె బీసీలకు రిజర్వ్ చేసిన జెడ్పీ చైర్ పర్సన్ పదవికి కూడా దూరం కావాల్సి వస్తోంది. తన కుమార్తె మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న చిన్న శ్రీను ఈ విషయంలో ఎలా రియాక్ట్ అవుతారు అన్నది చూడాల్సి ఉంది.

# వేలంపాటలో ఎంపీటీసీ సీటు... వైసీపీకి బూమరాంగ్ !



ఏకగ్రీవాలు వద్దే వద్దు అన్నది వైసీపీ అధినేత జగన్ నినాదం. దానికి వైసీపీ నియోజకవర్గం ఇంచార్జిలు వారి పరిధిలో శక్తికి మించి శ్రమ పడుతున్నారు. అయితే ఒక నియోజకవర్గంలో అనేక సీట్లు ఉంటాయి. అందరి మీద నిఘా పెట్టి ఉంచడం కష్టం. ముఖ్యమగా ఎంపీటీసీ పదవుల విషయం తీసుకుంటే ఏకగ్రీవాల కోసం అధికార కూటమి ప్రయత్నాలు గట్టిగా ఒక వైపు ఉన్నాయి. ఇక వైసీపీ అభ్యర్థులు కొన్ని సందర్భాలలో జారిపోతున్నారు అన్నది కూడా ప్రచారంలో ఉంది. అలాగే తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది.

**ఆలయ అభివృద్ధి కోసం :**

తమ ఊరిలో ఎన్నికల్లో పోటీ లేకుండా స్థానికంగా ఉన్న ఆలయ అభివృద్ధి కోసం ఏకంగా 16.80 లక్షలకు బుచ్చంపేట ఎంపీటీసీ సీటుని ఏకగ్రీవం చేసేలా ఒక బహిరంగ వేలం పాటే జరిగింది అని అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి అయితే తన నామినేషన్ ని ఉపసంహరించు కోవడానికి సిద్ధపడ్డారు. అలా రాజకీయంగా ఇది రచ్చగా సాగి ఏకంగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అక్కడికి చేరుకోవడం తో వ్యవహారం కొత్త రూపు దాల్చింది.

**వైసీపీ ఆగ్రహం :**

ఊరిలో ఆలయ అభివృద్ధి కోసం పెద్దల నిర్ణయం మేరకు తాను ఉప సంహరణకు సిద్ధపడ్డాను అని బుచ్చంపేట వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి మణికంఠ చెప్పడంతో మాజీ ఎమ్మెల్యే ఆగ్రహంతో ఆయన మీద చేయి చేసుకున్నారని అంటున్నారు. తమకు చెప్పకుండా నిర్ణయం ఎలా తీసుకుంటారు అని ప్రశ్నించారు అని కూడా అంటున్నారు. అయితే ఎమ్మెల్యే చేయి చేసుకుంటే ఆయన వెంట వచ్చిన అనుచరులు చెప్పుతో కొట్టారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో స్థానికులు ఏకంగా వైసీపీ నేతలకు ఎదురు తిరిగారు అని అంటున్నారు. అలా తోపులాటలు అక్కడ చోటు చేసుకోవడంతో వీఆర్వో ఫిర్యాదుతో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆయన అనుచరుల మీద కేసు నమోదు చేశారు.

**కూటమి పరామర్శతో :**

ఇదిలా ఉంటే వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి మణికంఠకు జనసేన సిట్టింగ్ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు బుచ్చంపేటకు చేరుకుని పరామర్శించడం విశేషం. అంతే కాదు కూటమి నేతలు అంతా క్యూ కట్టి మరీ వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థిని పరామర్శించడంతో దీని వెనక బాధితుడికి ఓదార్పు ఉందా లేక రాజకీయ వ్యూహంగా ఇది ఉందా అన్న కొత్త చర్చ సాగుతోంది. వైసీపీ తరఫున బుచ్చంపేట ఎంపీటీసీగా నామినేషన్ వేసి చివరికి కూటమికి ఆ అభ్యర్థి మంచి అయిపోతే తాము నిలబెట్టిన అభ్యర్థి బరిలో నుంచి తప్పుకున్నారు అన్న ఆగ్రహంతో వైసీపీ నేతలు కోపంతో వ్యవహరించిన తీరుకు పోలీసు కేసులు పెట్టించుకోవాల్సి వచ్చింది అని అంటున్నారు.

**వైసీపీలో ఎందుకిలా :**

వైసీపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఒక చలనం తీసుకుని వస్తాయని వారిలో గ్రౌండ్ లెవెల్ లో కసి పెరుగుతుందని పార్టీ చేసిన ఆలోచనలు రివర్స్ అవుతున్నాయని అంటున్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందరి కంటే స్థానిక నేతలకే తెలుసు అని అంటున్నారు. అందుకే ఎటూ ఓటమికి కోరి తెచ్చుకోవడం కూటమికి వ్యతిరేకం కావడం ఎందుకు అని చాలా మంది నామినేషన్లు ఉపసంహరణ పేరుతో జారిపోతున్నారు.ఇదే ఇపుడు వైసీపీని కలవరపెడుతోంది అని అంటున్నారు.

# రోడ్లపైకి లక్షల మంది ఇజ్రాయెలీలు.. నెతన్యాహుకు ఓటమి తప్పదా?



సరిహద్దుల్లో శత్రువుల రక్తం చిందుతున్నా.. దేశం లోపల మాత్రం సొంత ప్రజల కన్నీళ్లు, ఆగ్రహం సుడిగాలిలా చుట్టుముట్టాయి. ఇజ్రాయెల్ రాజధాని ల్ అవీవ్ నిరసనకారుల హోరుతో మార్మోగుతోంది. "మా భద్రత ఏది? మా బంధువుల ప్రాణాలకు బాధ్యులెవరు?" అంటూ వీధుల్లోకి వచ్చిన లక్షలాది మంది ప్రజల కన్నీళ్లు.. ఆగ్రహం ఇజ్రాయెల్ వీరుడిగా చెప్పుకునే నెతన్యాహు సింహాసనాన్ని కదిలించేలా కనిపిస్తోంది. ఇజ్రాయెల్ చరిత్రలోనే ఇది అత్యంత క్లిష్టమైన ఘట్టం. సరిహద్దుల్లో యుద్ధం సాగుతున్నా.. దేశంలో మాత్రం ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం అగ్నిపర్వతంలా బద్దలవుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టెల్ అవీవ్ వీధుల్లోకి ఉవ్వెత్తున ఎగసిపడిన ప్రజల ఆక్రోశం ఇజ్రాయెల్ రాజకీయాలను గందరగోళంలోకి నెట్టివేసింది.

**గుండెకోత మిగిల్చిన అక్టోబర్ 7 దాడి**

2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన సైనిక దాడి ఇజ్రాయెలీల గుండెల్లో చెరగని గాయాన్ని మిగిల్చింది. నిద్రపోతున్న వేలాది మంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలసిపోయాయి. వందలాది మంది బందీలుగా నరకం అనుభవించారు. "దేశ భద్రతే మా ప్రాధాన్యం" అని నిరంతరం చెప్పే నెతన్యాహు ప్రభుత్వం.. ఇంత పెద్ద దాడిని ముందే ఎందుకు ఊహించలేకపోయింది? రక్షణ వ్యవస్థలు ఎందుకు విఫలమయ్యాయి? అన్న ప్రశ్న ప్రతి ఇజ్రాయెలీ పౌరుడి మనస్సును కలచివేస్తోంది.

**కన్నీటి మధ్య స్వతంత్ర విచారణ డిమాండ్**

ఇప్పుడు వీధుల్లోకి వచ్చిన లక్షల మంది నిరసనకారులు కేవలం రాజకీయం మాట్లాడటం లేదు. తమ వారిని కోల్పోయిన బాధను, ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. అక్టోబర్ 7 భద్రతా వైఫల్యాలపై తక్షణమే ఒక 'స్వతంత్ర విచారణ కమిషన్' వేసి అసలు నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాల కంటే అధికారమే ముఖ్యమా అని ప్రశ్నిస్తున్నారు.

**నెతన్యాహు ముందున్న కత్తిమీద సాము**

ఒకవైపు సుదీర్ఘంగా సాగుతున్న యుద్ధం.. మరోవైపు బందీల కుటుంబాల రోదనలు, ఇంకోవైపు దేశంలో పెల్లుబుకుతున్న తీవ్ర అసంతృప్తి.. ఇవన్నీ నెతన్యాహు రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయి. నిరసనల్లో కనిపిస్తున్న ఈ ఆగ్రహం రాబోయే ఎన్నికల్లో ఓట్ల రూపంలో మారితే ఆయనకు ఘోర పరాభవం తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఎన్నికల ఫలితాలను కేవలం నిరసనల ఆధారంగానే చెప్పలేం. నెతన్యాహు మద్దతుదారులు జాతీయ భద్రత, బలమైన నాయకత్వం అనే అంశాలను ప్రచార ఆయుధాలుగా వాడుతుండగా... విపక్షాలు ప్రభుత్వ జవాబుదారీతనాన్ని వేలెత్తి చూపుతున్నాయి.

**అంతిమ తీర్పు ప్రజలదే**

ప్రజా ఉద్యమాలు ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ ఆ ఆగ్రహం ఓటింగ్ మిషన్ల వరకు చేరి అధికారాన్ని మారుస్తుందా? లేక రాజకీయ చతురతతో నెతన్యాహు మరోసారి గట్టెక్కుతారా? అనేది కాలమే నిర్ణయించాలి. కానీ ఒక్కటి మాత్రం నిజం.. సొంత దేశ ప్రజల్లో రగిలిన ఈ నమ్మకద్రోహపు గాయం నెతన్యాహుకు జీవితంలోనే అతిపెద్ద సవాలుగా మారింది.

# ట్రంప్ హెచ్చరికల వెనుక అసలు వ్యూహం ఏంటి? ఇరాన్‌తో ఉద్రిక్తతలు భారత్‌కు ఎందుకు ముఖ్యం?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసే అవకాశం ఉందంటూ హెచ్చరించినట్లు వచ్చిన వార్తలు అంతర్జాతీయంగా చర్చకు దారితీశాయి. అయితే, ఈ పరిణామాలను కేవలం యుద్ధ హెచ్చరికగా కాకుండా.. చమురు, వాణిజ్యం, రాజకీయ ఒత్తిళ్ల కోణంలోనూ చూడాలి. ఇరాన్‌కు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ మార్గంలో నౌకల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడితే చమురు రవాణా ఖర్చులు పెరగవచ్చు. సరఫరా తగ్గుతుందనే భయంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు కూడా వేగంగా మారవచ్చు.అమెరికా ఒత్తిడికి ఇరాన్ అంగీకరిస్తుందా? లేక తన వ్యూహాన్ని కొనసాగిస్తుందా? అనేదే ఇప్పుడు కీలకం. చర్చలు జరుగుతున్నాయని ఒకవైపు సంకేతాలు వచ్చినా, మరోవైపు ఇరు దేశాల ప్రకటనల్లో విభేదాలు కనిపిస్తే అనిశ్చితి మరింత పెరుగుతుంది. అయితే, దాడి హెచ్చరికలు రావడం మాత్రమే యుద్ధం తప్పకుండా జరుగుతుందని అర్థం కాదు. ఈ పరిణామాలు భారత్‌కు కూడా ముఖ్యమే. మన దేశం పెద్ద మొత్తంలో ముడిచమురును దిగుమతి చేసుకుంటుంది. అంతర్జాతీయ ధరలు ఎక్కువకాలం పెరిగితే ఇంధన ఖర్చులు, రవాణా చార్జీలు, వస్తువుల ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో, ధరలు స్థిరంగా ఉంటే ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పరిమితంగా ఉండవచ్చు. చివరికి, ట్రంప్ హెచ్చరికలు నిజమైన సైనిక చర్యగా మారతాయా, లేక చర్చల్లో ఒత్తిడి పెంచే ప్రయత్నమా అనేది చూడాలి. హార్ముజ్ జలసంధిలో రవాణా పరిస్థితులు, అధికారిక ప్రకటనలు, చమురు ధరల మార్పులే తదుపరి పరిణామాలకు కీలక సంకేతాలు.

# బిన్ లాడెన్‌ను ప్రాణాలతో పట్టుకోవాలనుకోలేదు.. రాబర్ట్ ఓ నీల్ సంచలన వ్యాఖ్యలు

ఒసామా బిన్ లాడెన్.. కరుడుగట్టిన అల్ ఖైదా వ్యవస్థాపకుడు.. అగ్రరాజ్యం అమెరికానే ఢీకొట్టి వందల మంది ప్రాణాలు తీసిన కిరాతకుడు.. అఫ్ఘనిస్తాన్ కేంద్రంగా సాగించిన అతడి రాక్షస ఉగ్ర నెట్ వర్క్ ను అమెరికా తుత్తునియలు చేసినా కొన్నేళ్ల పాటు దొరకకుండా పాకిస్తాన్ లో దాక్కున్న ఈ ఉగ్రవాది మూలాలను అమెరికా సైతం చాలా రోజులు కనిపెట్టలేదంటే అతిశయోక్తి కాదు. కానీ చివరకు దాచిన పాకిస్తాన్ నే అప్రూవర్ గా మారి ఉప్పందించడంతో ఈ ఉగ్రవాదిని కాటికి పంపింది అమెరికా.. కానీ ఇతడిని కాల్చి చంపిన మాజీ నేవీ సీల్ కమాండో రాబర్ట్ ఓ నీల్ చేసిన సంచలన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా మళ్లీ తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన అల్–ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ ను ఎలా పట్టుకున్నారు? ఎలా హతమార్చారనే విషయాలపై దశాబ్ద కాలం గడిచినా ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తూనే ఉంది. 2011 మే 2న పాకిస్థాన్‌లోని అబోటాబాద్‌లో అమెరికా ప్రత్యేక బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్'లో బిన్ లాడెన్ హతమైన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల పాడ్‌కాస్టర్ రాజ్ షమానీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో బిన్ లాడెన్‌పై తుపాకీ రౌండ్లు కాల్చినట్లు చెప్పుకుంటున్న మాజీ అమెరికా నేవీ సీల్ కమాండో రాబర్ట్ ఓ నీల్ చేసిన వ్యాఖ్యలు మళ్లీ అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఒసామాను సజీవంగా పట్టుకునే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని.. అతడిని బంధించి సుదీర్ఘ న్యాయ విచారణలు ఎదుర్కొనేలా చేయడం కంటే అక్కడికక్కడే అంతమొందించడమే శ్రేయస్కరమని భావించినట్లు ఓ నీల్ స్పష్టం చేశారు. లాడెన్‌ను పట్టుకుంటే 30 ఏళ్ల పాటు సాగే న్యాయ విచారణల ప్రహసనం ఎదురవుతుందని.. అతడి తరఫున అమెరికాలోనే లాయర్లు వాదించే పరిస్థితులు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. జైలులో మగ్గనివ్వడం కంటే అతడికి మరణమే సరైన పరిష్కారమని పేర్కొన్నారు. అలాగే దాడి సమయంలో లాడెన్ లొంగిపోయే సంకేతాలు ఇవ్వలేదని.. కేవలం అర సెకను వ్యవధిలోనే తుది నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని గుర్తుచేసుకున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# నిజమైన స్నేహం అంటే ఇది కదా.. ఫ్రెండ్స్ అంటే ఇలా ఉండాలి..!



మాదారం బడిలో వైష్ణవి, రేణు శ్రీ పదో తరగతి చదువుతున్నారు. వైష్ణవి, రేణు శ్రీ కంటే చదవడం, రాయడంలో కొంచెం ముందు ఉండేది. ఇద్దరూ చదువులో, ఆటలలో పోటీపడేవారు.ఇద్దరూ ఎలాంటి అసూయపడకుండా పోటీ ఉన్నప్పటికీ ప్రాణ స్నేహితులుగా ఉండేవారు. పాఠశాలలో జరిగే ప్రతి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఒకసారి స్కూలులో “డ్రగ్స్ దుష్ఫలితాలు– నివారణ మార్గాలు” అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు హెడ్మాస్టర్ నోటీసు ద్వారా విద్యార్థులందరికీ తెలియజేశారు.వ్యాస రచన పోటీకి సమయం రెండు రోజులు మాత్రమే ఉండడంతో వైష్ణవి రాత్రి, పగలు కష్టపడి చదివింది. బహుమతి గెలవడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. వైష్ణవికి కచ్చితంగా బహుమతి వస్తుందన్న నమ్మకం ఉపాధ్యాయులలో, విద్యార్థుల్లో దృఢంగా ఉండేది. అయితే బాగా చదివిన వైష్ణవికి తెల్లారితే పోటీ ఉన్న సమయంలో రాత్రి తీవ్రమైన జ్వరం వచ్చింది. స్కూలుకి వెళ్లలేకపోయింది. వ్యాస రచన రాయలేకపోతున్నందుకు చాలా బాధపడింది.వైష్ణవికి జ్వరం వచ్చిన విషయం తన స్నేహితురాలు రేణిశ్రీ కి తెలిసింది. వెంటనే వైష్ణవి ఇంటికి వెళ్లి నీవు బాధపడకు. నువ్వు రాసి చదివిన నోట్స్ నాకివ్వు అని అడిగింది. రేణు శ్రీ తన స్నేహితురాలికి సాయం చేద్దాం అనే ఆలోచనతో నోట్స్ తీసుకుని వెళ్లి కొద్దిసేపు చదివింది. పాఠశాలలో ఉదయం11 గంటలకు వ్యాససన పోటీ ప్రారంభమైంది. ఆంగ్ల భాషలో రాసే ఈ పోటీలో రేణు శ్రీతో పాటు15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫలితాలు ప్రకటించే సమయం వచ్చేసింది. ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు దిద్ది ఫలితాలు ప్రకటించారు.రేణు శ్రీ ప్రథమ బహుమతి గెలుచుకుంది. మధ్యాహ్నం మూడు గంటలకు హెడ్మాస్టర్ బహుమతి ప్రదాన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలీస్ శాఖకు చెందిన సబ్ ఇన్?స్పెక్టర్ డ్రగ్స్ వల్ల విద్యార్థులు ఏవిధంగా నష్టపోతున్నారో చాలా చక్కగా వివరించాడు. విద్యార్థులు క్రమశిక్షణతో అంశాన్ని అర్థం చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్ఐ చేతుల మీదుగా ప్రథమ బహుమతి రేణిశ్రీ అందుకుంది. అనంతరం హెడ్మాస్టర్? రేణు శ్రీని మాట్లాడమని చెప్పింది.రేణు శ్రీ మాట్లాడుతూ “గౌరవనీయులైన పెద్దలారా, ప్రియమైన విద్యార్థులారా.. ఈ క్రెడిట్ నాది కాదు. నాకు ప్రాణ సమానురాలైన వైష్ణవిది. ఎందుకంటే నిజానికి వ్యాసరచన అంశంపై నేను ప్రిపేర్ కాలేదు. బాగా ప్రిపేర్ అయిన వైష్ణవికి జ్వరం వచ్చిన సంగతి తెలుసుకున్నాను. ఆమె ఇంటికి వెళ్లి ఆమె తయారుచేసుకున్న నోట్స్ తీసుకుని నేను చదివి రాశాను.వైష్ణవి తాను పోటీలో పాల్గొనలేకుండ పోయిందన్న బాధను మర్చిపోవడానికి నాకు వచ్చిన బహుమతి ఆమెకే చెందుతుంది. ఆమె ఎంతో కష్టపడి తయారు చేసుకున్న నోట్స్ రాయడం వల్లే నాకు బహుమతి లభించింది. వైష్ణవి లాంటి కష్టపడే మంచి స్నేహితురాలని నేనెప్పుడూ చూడలేదు. దయచేసి ఆమె కష్టాన్ని గుర్తించి క్రెడిట్ ఆమెకి ఇవ్వాలని కోరుకుంటున్నాను” అని రేణు శ్రీ అంది. రేణు శ్రీ మాటలు విన్న అందరూ ‘శభాష్’ అంటూ చప్పట్లతో మారుమోగించారు.రేణుశ్రీ, వైష్ణవి ఇంటికి వెళ్లి బహుమతిని చూపిస్తూ అక్కడ జరిగిన సంఘటనలను చెప్పింది. వైష్ణవి ఆశ్చర్యపోయి ఇలా అన్నది. “నువ్వు నా పేరు ఎందుకు చెప్పావు? నువ్వే ఆ ప్రైజ్ తీసుకోవచ్చు కదా! దీన్ని నీ దగ్గరే ఉండనివ్వు అని రేణి శ్రీని కోరింది. కానీ రేణు శ్రీ ఏమాత్రం ఒప్పుకోలేదు. ఎందుకంటే నీకు జ్వరం రాకుంటే ఎలాగూ పోటీలో పాల్గొనేదానివి. కచ్చితంగా నీకే బహుమతి వచ్చేది. కాబట్టి ఈ బహుమతి నీకే చెందాలి అని చెప్పి బహుమతి ఇచ్చింది. బహుమతి ఇచ్చినందుకు రేణు శ్రీకి కృతజ్ఞతలు చెప్పి మన స్నేహం ఇలాగే నిరంతరం కొనసాగాలని ఇద్దరూ అనుకున్నారు. నిజమైన స్నేహం అంటే మీదే.. అని అక్కడున్న తోటి ఫ్రెండ్స్? వాళ్లిద్దరినీ పొగడ్తలతో ముంచెత్తారు.

# మరోసారి.. కశ్మీర్ పేరుతో దేశాన్ని దెబ్బ తీసే పెద్ద మనిషి

నోటికి వచ్చినట్లు మాట్లాడే రాజకీయ నేతలకు భారతదేశంలో కొదవ లేదు. కానీ.. నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా. 89 ఏళ్ల వయసులోనూ రాజకీయ ప్రయోజనాల కోసం కశ్మీర్ లో విద్వేష అగ్గి రాజేస్తూ.. ఆ మంటల్లో రాజకీయ ప్రయోజనాల్ని కాపాడుకునే కుటిలత్వం ఈ ‘భారతీయుడి’ సొంతం. తాను భారత్ కు వ్యతిరేకం కాదంటూనే.. భారత్ కు వ్యతిరేకంగా.. దాని ఇమేజ్ దెబ్బ తీసేలా వ్యాఖ్యలు చేసే తీరు ఆయనకు ఎక్కువే. కశ్మీర్ పేరుతో ఆయన చేసే వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారటమే కాదు.. భారత్ ను ఇరకున పడేసేలా ఉంటాయి. తాజాగా ఆయన ఇదే తీరును రిపీట్ చేశారు.శనివారం బారాముల్లాలో నిర్వహించిన తన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన సందర్భంగా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. భారత్ ను ఇరుకున పడేలా చేయటంలో ఆయనకు ఆయనే సాటి. తాజాగా ఫరూక్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల్ని చూస్తే.. కశ్మీరీలను పాకిస్థాన్ రక్షిస్తోంది. కశ్మీర్ సమస్యను అంతర్జాతీయ స్థాయిలో ప్రస్తావిస్తూ, ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మౌనం వహించేలా పొరుగు దేశమైన పాకిస్థాన్ ఒత్తిడి తెస్తోంది. పరిష్కారం కాని కశ్మీర్ సమస్యను అంతర్జాతీయ వేదికలపై సజీవంగా ఉంచుతూ జమ్మూకశ్మీర్ ప్రజలకు పాకిస్థాన్ రక్షణగా నిలుస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశించడానికి ఏమైనా కారణం ఉందా  ప్రజలు పోరాడకపోతే అంతరించిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు ధైర్యంగా ఉండాలి. ధైర్యంగా ఉండండి. మనం వారిని (కేంద్ర ప్రభుత్వం) ఎదుర్కొందాం. మీరు ధైర్యం కూడగట్టుకోకపోతే అంతరించిపోతారు. అప్పుడు వారు మీ పేరు, మీ గుర్తింపును పూర్తిగా చెరిపేస్తారు. కశ్మీర్ కు సంబంధించిన నిర్ణయం ఇంకా తీసుకోలేదంటున్నారు వారు. అలాంటి వ్యాఖ్యలే మనల్ని కాపాడుతున్నాయి. లేదంటే కేంద్ర ఉద్దేశాలేమీ అంత బాగాలేవు. మన పొరుగు దేశం (పాకిస్థాన్) వారిపై ఒత్తిడి కొనసాగిస్తున్నందునే వారు (కేంద్రం) ప్రస్తుతం మౌనంగా ఉన్నారు. పాకిస్థాన్ ఎక్కడికి వెళ్లినా కశ్మీర్ సమస్య ఇంకా పరిష్కారం కాలేదని చెబుతోంది. అదే మనల్ని కాపాడుతోంది.జమ్మూకశ్మీర్ ప్రజలు భారతీయులం అనేందుకు ఏనాడు వెనుకాడలేదు. మేం భారతీయులం కామని ఎన్నడూ అనలేదు. మేం భారతదేశంలో కలిసిపోయామని పదే పదే చెబుతూ వచ్చాం. మహాత్మాగాంధీ.. నెహ్రూ.. మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ ల భారతదేశంలో మమేకం అయ్యాం. హిందూ.. ముస్లింలను ఒకరిపై ఒకరిని ఉసిగొల్పే రోజు ఒకటి వస్తుందని ఎన్నడూ ఊహించలేదు.కేవలం అధికారం కోసం ఒక్క పీఠం కోసం జరుగుతుందని అనుకోలేదు. భారతీయత నశిస్తుందన్న ఆలోచన ఎన్నడూ కలగలేదు. కానీ.. జరిగిపోయింది. అయితే.. ఇది కూడా కొంతకాలమే. భగవంతుడి దయతో మళ్లీ మంచిరోజులు వస్తాయి. ఢిల్లీ ఇప్పుడు నిశ్శబ్దంగా ఉందంటే.. అంతర్జాతీయ పరిణామాలు కారణం. ఇంకోవైపు పొరుగుదేశం నిత్యం మన వెనుకే ఉంటోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలపై అణచివేత చర్యలు పాల్పడుతున్నారు. కూల్చివేతలకు వ్యతిరేకంగా ముస్లింలు అందరూ ఏకం కావాలి. ఈ కూల్చివేతలు ముస్లింలను లక్ష్యంగా చేసుకొని ఉద్దేశపూర్వకంగా చేపడుతున్నారు. ఇళ్లు.. షాపులు.. ప్రార్థనా స్థలాల్ని కూల్చేస్తున్న రాజకీయ పార్టీలకు ముస్లింలు మద్దతు ఇస్తారని ఎలా అనుకుంటున్నారు? హక్కులను కాపాడుకునేందుకు కలిసి కట్టుగా పని చేయాలి.ఫరూక్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం.. దానికి కౌంటర్ గా బీజేపీ వ్యాఖ్యలు చేయటం మామూలే. తాజాగా అదే జరిగింది. పాకిస్తాన్ తమను కాపాడుతోందని మాజీ సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహమని బీజేపీ విమర్శించింది. ఈ తరహా వ్యాఖ్యలు ఫరూక్ కొనసాగిస్తే ఆయన పాకిస్తాన్ కు వెళ్లిపోవాల్సి వస్తుందంటూ బీజేపీ జమ్మూకశ్మీర్ విభాగ అధ్యక్షుడు సత్ శర్మ మండిపడ్డారు. చేసిన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని.. క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఫరూక్ అబ్దుల్లా తీరును చూస్తే.. తరచూ ఏదో ఒక వేదికపై నుంచి కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం ఆయనలో కొట్టొచ్చినట్లుగా కనిపిస్తూ ఉంటుంది.కశ్మీర్ లో తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు.. లోయలో తమ పార్టీని బలోపేతం చేసుకునేందుకు వివాదాస్పద వ్యాఖ్యలను అస్త్రాలుగా చేసుకోవటం కనిపిస్తుంది. లోయలోని ఓటర్లలో ఎక్కువమందికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైనా.. ఆర్టికల్ 370 రద్దు అంశంపై తీవ్ర అసంతృప్తి ఉంది. దీన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం మళ్లించేందుకు వీలుగా ఆయన తరచూ వివాదాదస్పద వ్యాఖ్యలు చేయటం కనిపిస్తుంది.గతంలో ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యల్లో కొన్నింటిని చూస్తే.. ఆయన తీరు ఎలా ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) పాకిస్తాన్‌దే అని అనడం, ఆర్టికల్ 370 పునరుద్ధరణకు చైనా మద్దతు కోరడం వంటివి చేస్తుంటారు. పాకిస్తాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయని.. పీవోకేను భారత్ తిరిగి తీసుకోలేదని.. ఆ దేశ సైనిక బలాన్ని గొప్పగా చెప్పటం కనిపిస్తుంది. ఆర్టికల్ 370 రద్దును రాజ్యాంగ ఉల్లంఘనగా ఆయన అభివర్ణిస్తుంటారు.

# హ్యాండిల్ పట్టారు.. హద్దులు చెరిపారు.. అదరగొడుతున్న హైదరాబాద్ లేడీ బైకర్లు !



ఒకప్పుడు బైక్ అంటే పురుషులదే అన్న అభిప్రాయం.. ఇప్పుడు ఆ అభిప్రాయాన్నే తిప్పికొడుతున్నారు హైదరాబాద్ మహిళలు! చేతిలో హ్యాండిల్.. కళ్లలో గమ్యం.. గుండెల నిండా సాహసం! వీకెండ్ వచ్చిందంటే చాలు.. నగర రోడ్ల నుంచి కొండకోనలు, చారిత్రక కట్టడాలు, పుణ్యక్షేత్రాల వరకు బైక్‌లపై దూసుకెళు _న్నారు. బైక్ రైడింగ్‌ను హాబీగా మొదలుపెట్టి.. ఇప్పుడు ఒకరికొకరు అండగా నిలుస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న మహిళా బైకర్ల సాహసయాత్ర ఇది !

హైదరాబాద్‌లో మహిళలకు బైక్ రైడింగ్ నేర్పించేందుకు పలు కమ్యూనిటీలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్ బైకెర్నీ, షీ మోటో, తెలంగాణ ఉమెన్ మోటో బైకర్స్ వంటి సంస్థలు వారాంతపు రైడ్స్, సమావేశాలు, ప్రాక్టీస్ సెషన్ల ద్వారా మహిళలను ప్రోత్సహిస్తున్నాయి. కొత్తగా బైక్ నేర్చుకోవాలనుకునేవారికి కొన్ని కమ్యూనిటీలు ప్రత్యేక శిక్షణా తరగతులనూ నిర్వహిస్తున్నాయి. ఆయా సంస్థల సామాజిక మాధ్యమాల ద్వారా శిక్షణ వివరాలు తెలుసుకోవచ్చు. దేశంలోనే తొలి మహిళల మోటార్‌సైక్లింగ్ క్లబ్‌గా గుర్తింపు పొందింది హైదరాబాద్ బైకెర్నీ. దీంతోపాటు నగరంలో పలు మహిళా బైకింగ్ కమ్యూనిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయి.

బైక్ రాణి, షీ మోటో, తెలంగాణ ఉమెన్ మోటో బైకర్స్ వంటి క్లబ్‌లు మహిళలకు రైడింగ్‌పై ఆసక్తిని పెంచడంతోపాటు వారాంతాల్లో సాహసయాత్రలు నిర్వహిస్తున్నాయి. అడ్వెంచర్ రైడ్స్, ఆలయ యాత్రలు, సామాజిక అవగాహన ర్యాలీల్లో మహిళా బైకర్లు పాల్గొంటున్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు నుంచి ట్యాంక్‌బండ్ వరకు అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా 500 మంది మహిళా బైకర్లు నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్?లో హైదరాబాదీ**

హైదరాబాద్‌కు చెందిన హారిక మండలపు అత్యంత ఎత్తైన మోటారు వాహన రహదారుల్లో ఒకటైన ఉమ్లింగ్ లా పాస్‌కు బైక్‌పై ప్రయాణించి ‘తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్’లో చోటు సంపాదించారు. లేహ్ ప్రాంతం నుంచి సుమారు19,024 అడుగుల ఎత్తులో ఉన్న ఉమ్లింగ్ లా వరకు ఆమె సాగించిన యాత్ర సాహసానికి నిదర్శనంగా నిలిచింది. హారికను తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అభినందించారు.

**షీ మోటో.. ఆత్మ విశ్వాసమే ఇంధనం**

హైదరాబాద్‌కు చెందిన ‘షీ మోటో’ మహిళలకు బైక్ రైడింగ్‌లో శిక్షణ ఇస్తున్న మరో ప్రముఖ కమ్యూనిటీ. దీని వ్యవస్థాపకురాలు, లీడ్ కోచ్ లీనా రెడ్డి బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తూనే మోటార్‌సైక్లింగ్‌పై ఆసక్తితో ఈ సంస్థను ప్రారంభించారు. మహిళలు స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో బైక్ నడపడం నేర్చుకోవాలన్నదే ఆమె లక్ష్యం.

లీనారెడ్డి చెప్పిన ఓ శిక్షణార్థి కథ ఎంతో స్ఫూర్తినిస్తుంది. పదేళ్ల క్రితం భర్తను కోల్పోయిన 40 ఏళ్ల మహిళ తన15 ఏళ్ల కుమార్తె కోసం బైక్ రైడింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకుంది. తండ్రి జ్ఞాపకంగా ఇంట్లో ఉన్న ఆయన బుల్లెట్ మోటార్ సైకిల్‌ను ఎప్పటికైనా నడపాలన్నది ఆ అమ్మాయి కోరిక. కుమార్తెకు ఆత్మవిశ్వాసాన్ని అందించడంతోపాటు భర్త జ్ఞాపకాలను సజీవంగా ఉంచాలనే ఉద్దేశంతో ఆ తల్లి శిక్షణ తీసుకుంది. నేడు ఆమె ధైర్యంగా బైక్ నడుపుతుండటం కుటుంబసభ్యులు, స్నేహితులను ఆనందపరుస్తోందని లీనారెడ్డి తెలిపారు.

**తరణి నాయుడు.. 40 వేల కిలోమీటర్ల సాహసం**

పోషకాహార నిపుణురాలైన తరణి నాయుడుకు బైక్ రైడింగ్ అంటే ఎంతో ఇష్టం. లేహ్ -- లడఖ్‌తోపాటు దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో కలిపి సుమారు 40 వేల కిలోమీటర్ల మేర బైక్ రైడింగ్ చేసిన అనుభవం ఆమె సొంతం. పలు రైడింగ్ పోటీల్లోనూ విజయం సాధించారు. బైక్ నడపడం నేర్చుకునే మహిళ కేవలం మోటార్‌సైకిల్‌ను నియంత్రించడం మాత్రమే నేర్చుకోదని, తాను కోరుకున్న చోటికి వెళ్లే స్వేచ్ఛను కూడా పొందుతుందని తరణి చెప్తున్నారు.

**బజాజ్ చేతక్ నుంచి హిమాలయన్ దాకా..**

హైదరాబాద్‌కు చెందిన అనీషా ఫాతిమా లతీఫ్ ఫిట్‌నెస్ రంగంలోనే కాకుండా మోటార్‌సైక్లింగ్‌లోనూ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఫిట్‌నెస్ వ్యవస్థాపకురాలిగా, సర్టిఫైడ్ స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌గా పనిచేస్తున్న ఆమెకు చిన్నప్పటి నుంచే బైక్ రైడింగ్‌పై ఆసక్తి ఉంది. తాతగారికి చెందిన 1989 నాటి బజాజ్ చేతక్‌తో ఆమె మోటార్‌సైకిల్ ప్రయాణం మొదలైంది. ఆ తర్వాత రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎలెక్ట్రా 350, థండర్‌బర్డ్ 350ఎక్స్ వంటి బైక్‌లను నడిపారు. ప్రస్తుతం హిమాలయన్ 411తో రైడింగ్ కొనసాగిస్తున్నారు.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటారు వాహన రహదారిగా గుర్తింపు పొందిన ఉమ్లింగ్ లాకు మరో ఏడుగురు మహిళలతో కలిసి ఆమె సాహసయాత్ర చేశారు. మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రయాణం పూర్తి చేశారు.

2023లో బైకెర్నీ హైదరాబాద్ తెలంగాణ విభాగానికి నాయకత్వం వహించిన అనీషా.. మహిళా రైడర్లకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేశారు. మహిళలు ఐక్యత, ధైర్యం, పట్టుదలతో కఠినమైన ప్రయాణాలనూ విజయవంతంగా పూర్తి చేయగలరని నిరూపించడమే తన లక్ష్యమని ఆమె చెప్తున్నారు.

**ఫిట్‌నెస్, వెల్‌నెస్ కోచ్‌గా..**

అనీషా ఫాతిమా లతీఫ్ తండ్రి ఫిట్‌నెస్, వెల్‌నెస్ కోచ్. పీసీఓడీ, హార్మోన్ల అసమతుల్యత సమస్యల కారణంగా ఒకప్పుడు 105 కిలోల బరువున్న అనీషా సహజమైన ఫిట్‌నెస్ పద్ధతుల ద్వారా బరువు తగ్గారు. ప్రస్తుతం ఎనిమిదేళ్లకు పైగా అనుభవం ఉన్న స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌గా అథ్లెట్లు, వృద్ధులు, క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నారు.

**ఉపాధి మార్గంగానూ బైక్ రైడింగ్**

బైక్ రైడింగ్ మహిళలకు సాహసంతో పాటు ఉపాధి అవకాశాలనూ అందిస్తోంది. హైదరాబాద్‌లో స్త్రీ రైడ్, ర్యాపిడో పింక్ వంటి మహిళా ప్రయాణ సేవలు ఈ దిశగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మహిళా డ్రైవర్లు బైక్‌లు, ఆటోలు నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. దీంతో రైడింగ్ కేవలం హాబీగానే కాకుండా ఆర్థిక స్వావలంబనకు మార్గంగానూ మారుతోంది. మహిళలకు బైక్ అంటే కేవలం ప్రయాణ సాధనం కాదు.. స్వేచ్ఛకు ప్రతీక! రోడ్డుపై దూసుకెళ్లే ప్రతి రైడ్ ఒక కొత్త అనుభవం.. ప్రతి మలుపు ఒక సవాలు.. ప్రతి గమ్యం ఓ విజయం!

**హైదరాబాద్ బైకెర్నీ.. 13 ఏళ్ల ప్రస్థానం**

2013లో ప్రారంభమైన హైదరాబాద్ బైకెర్నీ మహిళా మోటార్‌సైక్లింగ్ క్లబ్ మహిళలకు రైడింగ్‌పై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఐటీ ఉద్యోగులు, బ్యాంకర్లు, వైద్యులు సహా వివిధ రంగాలకు చెందిన 19 నుంచి 53 ఏళ్ల వయసున్న మహిళలు ఇందులో సభ్యులుగా ఉన్నారు. మహిళా సాధికారత, మానసిక ఆరోగ్యం, సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాల్లోనూ ఈ కమ్యూనిటీ పాల్గొంటోంది. హైదరాబాద్ నుంచి మున్నార్, శ్రీనగర్ నుంచి కార్గిల్, హైదరాబాద్ నుంచి పాఖాల సరస్సు, అనంతగిరి కొండల వరకు పలు ప్రాంతాలకు రైడ్స్ నిర్వహించింది. లేహ్--లడఖ్ వంటి సుదూర ప్రాంతాలకూ మహిళా బైకర్లు ప్రయాణాలు సాగిస్తున్నారు. బైక్ రైడింగ్‌లో భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ హెల్మెట్లు, రైడింగ్ బూట్లు, రక్షణ కల్పించే జాకెట్లు, రాత్రివేళ ప్రయాణానికి అనువైన కళ్లద్దాలను ఉపయోగిస్తున్నారు.

**జైసల్మేర్ ట్రయల్ స్టార్మ్ 2026లో మెట్టు బాంధవి**

ముషీరాబాద్‌కు చెందిన న్యాయ విద్యార్థిని మెట్టు బాంధవి అక్టోబర్ 30, 31 తేదీల్లో జరగనున్న జైసల్మేర్ ట్రయల్ స్టార్మ్ 2026 బైక్ రైడ్‌లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం ముషీరాబాద్ నుంచి జైసల్మేర్‌కు బైక్ యాత్ర చేపట్టారు. మూడోవర్ టీమ్ ఆధ్వర్యంలో 16 రోజులపాటు సుమారు ఐదు వేల కిలోమీటర్ల దూరం సాగే ఈ యాత్రలో ఆరుగురు మహిళలు పాల్గొంటున్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సాధికారతను చాటిచెప్పడం తన రైడింగ్ లక్ష్యమని బాంధవి తెలిపారు. లడఖ్, లేహ్, హిమాలయ ప్రాంతాలు, ఖార్దుంగ్ లా, ఉమ్లింగ్ లా, పాంగోంగ్ సరస్సు, నుబ్రా లోయ, మాగ్నెటిక్ హిల్ వంటి ప్రాంతాలకు బైక్‌పై ప్రయాణించాలనే ఆసక్తితో ఆమె ముందుకు సాగుతున్నారు.

# ఎంత బిజీ లైఫ్ గడుపుతున్నా నిద్రకు ముందు పిల్లలకు ఓ కథ చెప్పండి.. ఇది ఎంత ముఖ్యమంటే..




నేటి ఉరుకుల పరుగుల జీవితంలో రోజంతా ఆఫీస్ ఫైళ్లు, ల్యాప్‌టాప్‌లు, ఇంటి పనుల ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్రంగా అలసిపోతున్నారు. అయినప్పటికీ, రాత్రి పడుకునే ముందు పిల్లల పక్కన చేరి చందమామ కథో, నీతి కథో చెప్పేందుకు సమయం కేటాయించేవారు చాలామందే ఉన్నారు.అయితే, ఇది కేవలం వాళ్లను జోకొట్టి నిద్రపుచ్చడానికి మాత్రమే అనుకుంటే పొరపాటే! రాత్రి పూట పిల్లలకు కథలు చెప్పడం అనేది వారి మాయా ప్రపంచంలోకి పెద్దలు వెళ్లడానికి, వారితో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి లభించే ఒక అద్భుతమైన అవకాశం. ఈ అలవాటు పిల్లల మానసిక వికాసానికి ఎలా దోహదపడుతుందో, దీన్ని మరింత ఆసక్తికరంగా ఎలా మార్చవచ్చో ఇక్కడ తెలుసుకుందాం.

**అనుబంధాన్ని పెంచే అమృత సమయం**

తల్లిదండ్రులు పిల్లల పక్కన కూర్చుని కథ చెప్పినప్పుడు వారి మధ్య ఎంతో ఆత్మీయమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. కథలోని పాత్రల గురించి పిల్లలు ప్రశ్నలు అడగడం, తమకు తోచిన అభిప్రాయాలను వ్యక్తపరచడం, తల్లిదండ్రులతో కలిసి హాయిగా నవ్వడం వంటి చిన్న చిన్న సందర్భాలు వారి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తాయి. రోజూ కొంతసేపు తమ కోసం తల్లిదండ్రులు సమయాన్ని కేటాయిస్తున్నారనే భావన పిల్లల్లో కలిగినప్పుడు, వారిలో ప్రేమ, ఆదరణ, మానసిక భద్రతాభావం అమాంతం పెరుగుతాయని పరిశోధనలు సైతం సూచిస్తున్నాయి.

**క్రమబద్ధమైన దినచర్య.. ప్రశాంతమైన నిద్ర**

రాత్రి పడుకునే ముందు పళ్లు తోముకోవడం, బెడ్ ఎక్కడం, కథ చదవడం వంటి అలవాట్లను ఒక క్రమ పద్ధతిలో అలవాటు చేయడం వల్ల పిల్లలకు తర్వాత ఏం జరగబోతోందో ఒక స్పష్టత వస్తుంది. రోజంతా స్కూల్, ఆటలతో హడావుడిగా గడిపిన మైండ్, కథలు వినడం ద్వారా ప్రశాంతత వైపు అడుగులు వేస్తుంది. ఇది వారు హాయిగా నిద్రపోయేలా చేయడానికి దోహదపడుతుంది. అయితే, నిద్రలేమి సమస్యలకు కథలే పూర్తి పరిష్కారమని మాత్రం భావించకూడదు. ఇదొక మంచి అలవాటు మాత్రమేనని గుర్తించాలి.

**భాషా నైపుణ్యాలకు గట్టి పునాది**

కథలు వినడం వల్ల పిల్లల మెదడు చురుగ్గా మారుతుంది. వారికి ఎన్నో కొత్త కొత్త పదాలు పరిచయమవడమే కాకుండా వాక్య నిర్మాణం, భావాలను వ్యక్తపరిచే తీరు సులువుగా అర్థమవుతాయి. కథ చెప్తున్నప్పుడు పిల్లల మైండ్‌లో ఓ విజువల్ సినిమా రన్ అవుతుంది. దీనివల్ల వారిలో ఊహాశక్తి అద్భుతంగా పెరుగుతుంది. అలాగే కథలో తర్వాత ఏం జరుగుతుందో ఊహించమని అడగడం, ఈ పాత్ర చేసిన పని నీకు నచ్చిందా అని చర్చించడం వల్ల వారి ఆలోచనా పరిధి, సంభాషణా చాతుర్యం ఎంతో మెరుగవుతాయి.

**కథ కంటే.. చెప్పే ‘తీరు’ ముఖ్యం**

పుస్తకంలో ఉన్న కథను కేవలం ఒక వార్తలా చదివి ముగించేస్తే పిల్లలకు బోర్ కొడుతుంది. అందువల్ల కథను ఎంపిక చేసుకునే చాన్స్ పిల్లలకే ఇవ్వాలి. కథ చెప్పేటప్పుడు పిచ్చుక మాట్లాడితే ఒకలా, ఏనుగు మాట్లాడితే ఒకలా గొంతు మార్చి (వాయిస్ మోడ్యులేషన్) చెప్తే పిల్లలు ఫుల్ థ్రిల్ అవుతారు. మధ్యమధ్యలో వారిని ప్రశ్నలు అడగనిస్తూ, పాత్రల మంచి చెడ్డల గురించి వారితో మాట్లాడితేనే ఆ సమయం వారికి ఒక ఆహ్లాదకరమైన అనుభవంగా మారుతుంది.

# యోగాలో ఇది అత్యంత శక్తిమంతమైనది, ప్రమాదకరమైనది కూడా: సద్గురు హెచ్చరిక

**కుండలినీ యోగా అత్యంత శక్తిమంతమైన ప్రక్రియ అన్న సద్గురు**

**అయితే, అదే అత్యంత ప్రమాదకరమైనదని హెచ్చరిక**

**నిపుణులైన గురువు మార్గనిర్దేశం లేకుండా దీన్ని ప్రయత్నించొద్దని సూచన**

**విద్యుత్‌లాంటి ఈ శక్తిని తప్పుగా వాడితే హాని తప్పదని వెల్లడి**

**ఆన్‌లైన్‌లో చూసి నేర్చుకోవడం చాలా ప్రమాదకరమని స్పష్టీకరణ**



యోగా పద్ధతుల్లో కుండలినీ యోగా అత్యంత శక్తిమంతమైనదని, కానీ అదే సమయంలో అత్యంత ప్రమాదకరమైనది కూడా అని ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ అభివర్ణించారు. సరైన సన్నద్ధత, నిపుణులైన గురువు మార్గనిర్దేశం లేకుండా ఈ యోగా పద్ధతిని ప్రయత్నించడం చాలా నష్టదాయకమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ మానవ గ్రహణ శక్తిని అసాధారణ స్థాయికి విస్తరింపజేసే సామర్థ్యం కలిగి ఉందని, అందుకే దీన్ని అత్యంత జాగ్రత్తగా సంప్రదించాలని సూచించారు.హిందుస్థాన్ టైమ్స్ కథనం ప్రకారం, సద్గురు కుండలినీ యోగా గురించి లోతైన వివరణ ఇచ్చారు. యోగ శాస్త్రం ప్రకారం, కుండలినీ అనేది ప్రతి మనిషిలోనూ నిద్రాణంగా ఉన్న ఒక అంతర్గత శక్తి అని ఆయన తెలిపారు. అది కదిలే వరకు దాని ఉనికి తెలియని చుట్ట చుట్టుకున్న సర్పంతో ఆయన దాన్ని పోల్చారు. ఈ నిగూఢ శక్తిని క్రమపద్ధతిలో మేల్కొలిపే ప్రక్రియే కుండలినీ యోగా అని వివరించారు.

**ఎందుకంత శక్తివంతమైనది, ప్రమాదకరమైనది?**

సాధారణ శారీరక వ్యాయామాల కన్నా భిన్నంగా కుండలినీ యోగా మానవ సామర్థ్యాలను లోతైన స్థాయిలో ప్రభావితం చేస్తుందని సద్గురు అన్నారు. దీన్ని ఆయన విద్యుత్ శక్తితో పోల్చారు. విద్యుత్‌ను సరిగ్గా ఉపయోగిస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని, కానీ అజాగ్రత్తగా వాడితే ప్రాణానికే ముప్పు వాటిల్లుతుందని అన్నారు. కుండలినీ యోగా కూడా అలాంటిదేనని, సరైన పద్ధతిలో సాధన చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని, కానీ తప్పుగా ప్రయత్నిస్తే శారీరకంగా, మానసికంగా తీవ్రమైన హాని జరగవచ్చని హెచ్చరించారు. శరీరాన్ని, మనసును, భావోద్వేగాలను సిద్ధం చేసుకోకుండా, అనుభవజ్ఞుడైన గురువు పర్యవేక్షణ లేకుండా కుండలినీ శక్తిని మేల్కొలపాలని ప్రయత్నించడం బాధ్యతారాహిత్యమని ఆయన పేర్కొన్నారు. ఇంటర్నెట్‌లో చూసి లేదా పుస్తకాలు చదివి తీవ్రమైన పద్ధతులను ప్రయత్నించవద్దని గట్టిగా సూచించారు. ఈ శక్తి మేల్కొన్నప్పుడు, అది శరీరం యొక్క మధ్య భాగంలో ఉండే ఏడు ప్రధాన శక్తి కేంద్రాల (చక్రాలు) గుండా ప్రయాణిస్తుందని యోగ తత్వశాస్త్రం చెబుతోందని ఆయన తెలిపారు.

అందువల్ల, కుండలినీ యోగాపై ఆసక్తి ఉన్నవారు బలవంతంగా అనుభవాలు పొందాలని చూడకుండా, తమ స్థాయికి తగిన ప్రాథమిక సాధనతో ప్రారంభించాలని సద్గురు సలహా ఇచ్చారు. సాధారణ యోగా, ధ్యానం కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని, తీవ్రమైన ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఆత్రుత పడకూడదని స్పష్టం చేశారు. ఈ బోధనలు కేవలం ఆధ్యాత్మిక తత్వశాస్త్రానికి సంబంధించినవని, శాస్త్రీయంగా కొలవగలిగే శారీరక శక్తి వ్యవస్థ గురించి చెప్పడం లేదని కూడా ఈ కథనం పేర్కొంది. ఈ సాధనను గౌరవంతో, క్రమశిక్షణతో, సరైన మార్గనిర్దేశంలో మాత్రమే సంప్రదించాలన్నది ఆయన ప్రధాన సందేశం.

# ఆన్‌లైన్‌లో కొంటున్నారా?.. మీ జేబుకు చిల్లుపెట్టే ఈ తప్పులు అస్సలు చేయొద్దు!




**కేవలం సేల్ లేదా డిస్కౌంట్‌లో ఉందని వస్తువులు కొనడం**

**డెలివరీ ఛార్జీలు, ఇతర ఫీజులను చివరి వరకు గమనించకపోవడం**

**వస్తువుల పూర్తి వివరాలు, సైజు, రివ్యూలు సరిగా చూడకపోవడం**

**కొనుగోలుకు ముందే రిటర్న్ పాలసీని చెక్ చేసుకోకపోవడం**

**నమ్మశక్యం కాని డీల్స్ పట్ల ఆకర్షితులై మోసపోవడం**

ఆన్‌లైన్ షాపింగ్ మన జీవితాన్ని ఎంతో సులభతరం చేసింది. ఇంట్లో కూర్చునే కావాల్సిన వస్తువులను ఆర్డర్ చేసుకునే సౌలభ్యం అందరికీ అందుబాటులోకి వచ్చింది. అయితే, ఈ సౌకర్యం కొన్నిసార్లు మనకు తెలియకుండానే ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుంది. కొన్ని సాధారణ పొరపాట్ల వల్ల అనవసరంగా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు చాలామంది చేసే ఐదు ముఖ్యమైన తప్పులు, వాటిని ఎలా నివారించాలో ఇక్కడ తెలుసుకుందాం.

**1. సేల్ లేదా డిస్కౌంట్ ఉచ్చు**

చాలామంది చేసే అతి పెద్ద పొరపాటు ఇది. ఏదైనా వస్తువుపై భారీ డిస్కౌంట్ లేదా 'సేల్' ఉందని చూడగానే, దాని అవసరం ఉందా లేదా అని ఆలోచించకుండా కొనేస్తుంటారు. నిజానికి, మనకు అవసరమైన వస్తువును తక్కువ ధరకు కొంటేనే డబ్బు ఆదా అయినట్లు. అవసరం లేని వస్తువును డిస్కౌంట్‌లో కొన్నా అది అనవసర ఖర్చే అవుతుంది. అందుకే, సేల్ చూసి ఆకర్షణకు గురికాకుండా, అవసరాన్ని బట్టి మాత్రమే కొనుగోలు చేయడం మంచిది.

**2. అదనపు ఛార్జీలను పట్టించుకోకపోవడం**

ఒక వెబ్‌సైట్‌లో వస్తువు ధర తక్కువగా కనిపించగానే వెంటనే ఆర్డర్ పెట్టేస్తాం. కానీ, చెక్‌అవుట్ పేజీకి వెళ్లేసరికి డెలివరీ ఛార్జీలు, ప్లాట్‌ఫామ్ ఫీజులు, ప్యాకింగ్ ఛార్జీలు వంటివి అదనంగా కలుస్తాయి. దీంతో, మొదట తక్కువ అనుకున్న ధర చివరికి ఎక్కువైపోతుంది. అందుకే, వేర్వేరు సైట్లలో వస్తువు తుది ధరను (అన్ని ఛార్జీలతో కలిపి) పోల్చి చూసుకున్న తర్వాతే ఆర్డర్ చేయాలి.

**3. వస్తువుల వివరాలు, రివ్యూలు చూడకపోవడం**

వస్తువు ఫొటో చూడగానే నచ్చేసి ఆర్డర్ చేయడం మరో పెద్ద పొరపాటు. దాని పూర్తి వివరాలు, సైజు చార్ట్ (బట్టలు, బూట్లు అయితే), మెటీరియల్ వంటివి క్షుణ్ణంగా చదవాలి. అలాగే, ఇటీవల ఆ వస్తువును కొన్న కస్టమర్లు ఇచ్చిన రివ్యూలు, ఫొటోలను తప్పనిసరిగా చూడాలి. లేదంటే మనం ఊహించుకున్న దానికి, ఇంటికి వచ్చిన వస్తువుకు అస్సలు సంబంధం లేకుండా ఉండే ప్రమాదం ఉంది.

**4. రిటర్న్ పాలసీని విస్మరించడం**

ఆన్‌లైన్‌లో కొన్న వస్తువు నచ్చకపోయినా, సైజు సరిపోకపోయినా తిరిగి ఇచ్చేయొచ్చు అనే ధీమాతో ఉంటాం. కానీ, కొన్ని వస్తువులకు, ముఖ్యంగా డిస్కౌంట్‌లో అమ్మే వాటికి 'నో రిటర్న్' లేదా 'నో రిఫండ్' పాలసీ ఉంటుంది. ఈ విషయం చూసుకోకుండా కొనేస్తే, ఆ వస్తువు నచ్చకపోయినా మనమే భరించాల్సి వస్తుంది. కాబట్టి, కొనే ముందే రిటర్న్ పాలసీని తప్పకుండా చెక్ చేసుకోవాలి.

**5. నమ్మశక్యం కాని డీల్స్**

'90% ఆఫర్', 'రూ.5,000 ఫోన్ కేవలం రూ.1,000కే' వంటి నమ్మశక్యం కాని డీల్స్ కనిపిస్తే జాగ్రత్తపడాలి. ఇవి నకిలీ వస్తువులను అమ్మే మోసపూరిత సెల్లర్ల ఎత్తుగడ కావచ్చు. ఇలాంటి వాటికి ఆశపడితే డబ్బు పోవడమే కాకుండా, నాణ్యత లేని వస్తువు చేతికొస్తుంది. అందుకే, ఎప్పుడూ సెల్లర్ రేటింగ్స్, వారిపై ఉన్న స్వతంత్ర రివ్యూలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు నిర్ణయం తీసుకోవడం సురక్షితం.

# చలికాలంలో పెరుగు తినొచ్చా? జలుబు చేస్తుందా?.. నిపుణుల సమాధానం ఇదే!

చలికాలం ప్రారంభం కాగానే చాలామంది ఇళ్లలో పెరుగు వాడకం తగ్గిపోతుంది. పెరుగు తింటే జలుబు, దగ్గు, కఫం వంటి సమస్యలు వస్తాయని చాలామంది బలంగా నమ్ముతారు. ఈ కారణంగా భారతీయ వంటల్లో అంతర్భాగమైన పెరుగును శీతాకాలంలో దూరం పెడుతుంటారు. అయితే, ఈ నమ్మకంలో ఎంతవరకు నిజం ఉంది? శీతాకాలంలో పెరుగు తినడం ఆరోగ్యానికి మంచిదేనా? అనే సందేహాలపై పోషకాహార నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. పెరుగు తినాలా వద్దా అనేది అందరికీ వర్తించే నియమం కాదని, అది పూర్తిగా వ్యక్తిగత శరీరాకృతి, సహనంపై ఆధారపడి ఉంటుందని వారు వివరిస్తున్నారు.పెరుగు అనేది ప్రోటీన్లు, కాల్షియం, విటమిన్ బి వంటి కీలక పోషకాల గని. ముఖ్యంగా ఇందులో ఉండే లైవ్ కల్చర్స్ (జీర్ణవ్యవస్థకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా) జీర్ణక్రియను మెరుగుపరిచి, పేగుల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ పోషకాలన్నీ కలిసి రోగనిరోధక శక్తిని సాధారణ స్థాయిలో ఉంచడానికి దోహదం చేస్తాయి. కాబట్టి సమతుల్య ఆహారంలో భాగంగా చలికాలంలో కూడా పెరుగును తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.అసలు జలుబు రావడానికి కారణం వైరస్‌లే తప్ప, పెరుగు వంటి ఆహార పదార్థాలు కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, ఇప్పటికే గొంతునొప్పి, ముక్కు దిబ్బడ, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు, ఫ్రిజ్‌లోంచి తీసిన చల్లటి పెరుగును తింటే కొంత అసౌకర్యంగా అనిపించవచ్చు. ఆ చల్లదనం గొంతులో చికాకును పెంచే అవకాశం ఉంటుంది. అందుకే అనారోగ్యంగా ఉన్నప్పుడు చల్లటి పదార్థాలకు దూరంగా ఉండమని సలహా ఇస్తారు. అంతేగానీ, పెరుగు తినడం వల్ల కఫం ఉత్పత్తి పెరుగుతుందనడానికి బలమైన శాస్త్రీయ ఆధారాలు లేవు.చలికాలంలో పెరుగు ప్రయోజనాలను పొందాలనుకునే వారు కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. పెరుగును ఫ్రిజ్‌లో నుంచి తీసిన వెంటనే కాకుండా, గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత తినడం మంచిది. రాత్రిపూట తినడం కంటే పగటిపూట భోజనంలో భాగంగా తీసుకోవడం ఉత్తమం. పరాఠాలు, కిచిడీ వంటి వేడి పదార్థాలతో కలిపి తింటే దాని చల్లటి ప్రభావం తగ్గుతుంది. పెరుగులో కొద్దిగా వేయించిన జీలకర్ర పొడి లేదా మిరియాల పొడి కలుపుకుని తింటే జీర్ణక్రియ సులభతరం అవుతుంది.

## మైక్రోవేవ్‌లో ఈ 5 వస్తువులు పెడుతున్నారా?

# మంటలు చెలరేగే ప్రమాదం!



మిగిలిపోయిన ఆహారాన్ని వేడి చేసుకోవడానికి, తక్కువ సమయంలో వంట చేసుకోవడానికి మైక్రోవేవ్ ఓవెన్ ఎంతో ఉపయోగపడుతుంది. అయితే వంటగదిలో ఉపయోగించే ప్రతి వస్తువునూ అందులో పెట్టడం సురక్షితం కాదు. కొన్ని వస్తువుల వల్ల నిప్పురవ్వలు రావచ్చు. మరికొన్ని కరిగిపోవడం, పేలిపోవడం లేదా మంటలు అంటుకునే ప్రమాదం ఉంది. అందుకే మైక్రోవేవ్‌ను ఉపయోగించేటప్పుడు ఈ ఐదు వస్తువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**1. స్టీల్ ప్లేట్లు, లోహపు స్పూన్లు**

తినే ప్లేట్‌లోనే ఆహారాన్ని వేడి చేసుకోవడం సులభంగా అనిపించవచ్చు. కానీ స్టీల్ ప్లేట్లు, లోహపు స్పూన్లు మైక్రోవేవ్‌లో నిప్పురవ్వలు వచ్చేలా చేయవచ్చు. దీంతో ఓవెన్ దెబ్బతినడంతో పాటు కొన్ని సందర్భాల్లో మంటలు చెలరేగే ప్రమాదం ఉంది. వీటికి బదులుగా మైక్రోవేవ్‌లో ఉపయోగించేందుకు అనువైన గాజు లేదా సిరామిక్ పాత్రలను వాడాలి. అల్యూమినియం ఫాయిల్‌ను కూడా తయారీదారు సూచించినప్పుడు మాత్రమే ఉపయోగించాలి.

**2. మైక్రోవేవ్‌కు అనువైనవి కాని ప్లాస్టిక్ డబ్బాలు**

మిగిలిపోయిన కూరలను నిల్వ చేసుకునే ప్లాస్టిక్ డబ్బాలన్నీ ఆహారాన్ని వేడి చేయడానికి పనికిరావు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా కొన్ని రకాల ప్లాస్టిక్ కరిగిపోవచ్చు లేదా దెబ్బతినవచ్చు. అందువల్ల పాత్రపై మైక్రోవేవ్‌లో ఉపయోగించవచ్చనే గుర్తింపు ఉందో లేదో పరిశీలించాలి. అనుమానం ఉంటే ఆహారాన్ని గాజు లేదా సిరామిక్ పాత్రలోకి మార్చి వేడి చేసుకోవాలి.

**3. పెంకుతో ఉన్న కోడిగుడ్లు**

తక్కువ సమయంలో ఉడికించుకోవాలనే ఉద్దేశంతో పెంకుతో ఉన్న కోడిగుడ్డును నేరుగా మైక్రోవేవ్‌లో పెట్టకూడదు. గుడ్డు లోపల వేడి, ఆవిరి పీడనం పెరగడంతో అది వేడిచేస్తున్నప్పుడే పగిలిపోవచ్చు. మైక్రోవేవ్‌లో గుడ్డు పెట్టాలనుకుంటే అందుకు ప్రత్యేకంగా సూచించిన పద్ధతిని అనుసరించాలి.

**4. గట్టిగా మూసిన డబ్బాలు**

ఆహారాన్ని పూర్తిగా మూసివేసిన డబ్బాలో పెట్టి మైక్రోవేవ్‌లో వేడి చేయకూడదు. ఆహారం వేడెక్కే కొద్దీ లోపల ఆవిరి పీడనం పెరుగుతుంది. దీంతో మూత ఒక్కసారిగా తెరుచుకోవచ్చు లేదా డబ్బా పగిలిపోవచ్చు. మైక్రోవేవ్‌కు అనువైన, ఆవిరి బయటకు వెళ్లేలా రంధ్రాలు ఉన్న మూతను ఉపయోగించాలి.

**5. పేపర్ బ్యాగులు, పార్శిల్ ఫుడ్ ప్యాకేజింగ్**

బ్రౌన్ పేపర్ బ్యాగులు, కిరాణా సంచులు, కొన్ని రకాల పార్శిల్ ఫుడ్ ప్యాకేజింగ్‌ను మైక్రోవేవ్‌లో పెట్టకూడదు. ఇవి అధికంగా వేడెక్కి మంటలు అంటుకునే ప్రమాదం ఉంది. వాటిపై ఉండే ఇంకు, అంటుకునే పదార్థాలు, ఇతర రసాయనాలు కూడా ఆహారాన్ని వేడి చేయడానికి అనువైనవి కాకపోవచ్చు. కాబట్టి ఆహారాన్ని మైక్రోవేవ్‌కు అనువైన పాత్రలోకి మార్చిన తర్వాతే వేడి చేసుకోవాలి. మైక్రోవేవ్ వాడేటప్పుడు పాత్రలపై ఉన్న సూచనలను తప్పనిసరిగా పరిశీలించాలి. ఏదైనా వస్తువు మైక్రోవేవ్‌కు అనువైనదో కాదో తెలియకపోతే దాన్ని ఉపయోగించకపోవడమే మంచిది.

# మెదడు ఆరోగ్యాన్ని కళ్లు, చెవులు చెప్పేస్తాయి!



మన ఆరోగ్యం గురించి తెలుసుకోవాలంటే రక్తపోటు, షుగర్ లెవెల్స్ మాత్రమే కాదు, మన కళ్లు, చెవులు కూడా కీలకమైన సూచికలని ఆధునిక వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. మెదడు పనితీరు క్షీణించడం, డయాబెటిస్, రక్తనాళాల సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల లక్షణాలు బయటపడటానికి ఏళ్ల ముందే మన కళ్లు, చెవులలో తొలి సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కన్ను.. మెదడుకు కిటికీ లాంటిది**

కంటిలోని రెటీనా పొర, పిండ దశలో మెదడుతో పాటు ఒకే కణజాలం నుంచి ఏర్పడుతుంది. అందుకే రెటీనాను "బయటకు కనిపించే మెదడు భాగం"గా నిపుణులు అభివర్ణిస్తారు. మన శరీరంలో నరాలను, సూక్ష్మ రక్తనాళాలను నేరుగా చూడగలిగే ఏకైక ప్రదేశం రెటీనా. 'ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ (రాజు)' అనే పరీక్ష ద్వారా కేవలం రెండు నిమిషాల్లో రెటీనాలోని నరాల పొరల మందాన్ని అత్యంత కచ్చితంగా కొలవవచ్చు.

30,000 మంది ఆరోగ్యవంతులపై బ్రిటన్‌లో జరిపిన ఒక అధ్యయనంలో, రెటీనా నరాల పొర పలుచగా ఉన్నవారిలో భవిష్యత్తులో జ్ఞాపకశక్తి, తార్కిక సామర్థ్యాలు క్షీణించే ప్రమాదం దాదాపు రెండు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. డయాబెటిస్, అధిక రక్తపోటు వల్ల కలిగే మార్పులు మొదటగా రెటీనాలోనే కనిపిస్తాయి.

**వినికిడి లోపం, మెదడుపై ప్రభావం**

వినికిడి లోపం సాధారణంగా నెమ్మదిగా మొదలవుతుంది. మొదట అధిక పౌనఃపున్యం (ఫ్రీఅస్త్రప్త టతీవనబవఅఎఅవం) ఉన్న అక్షరాలు, ముఖ్యంగా హల్లులు సరిగా వినపడవు. దీంతో మాటలు వినపడినా, స్పష్టత కొరవడుతుంది. దీనిని అధిగమించేందుకు మెదడు తన శక్తిని ఎక్కువగా వినియోగించాల్సి వస్తుంది. ఫలితంగా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత వంటి ఇతర ముఖ్యమైన పనుల నుంచి మెదడు శక్తి పక్కకు మళ్లుతుంది. ఇది కాలక్రమేణా సామాజికంగా ఒంటరితనానికి దారితీస్తుంది. 2024 లాన్సెట్ కమిషన్ నివేదిక ప్రకారం, డిమెన్షియా కేసులలో 45% వరకు మనం మార్చుకోగల 14 కారణాలతో ముడిపడి ఉన్నాయి. అందులో మధ్యవయసులో వచ్చే వినికిడి లోపం వాటా సుమారు 7% ఉండటం గమనార్హం. ఇది డిమెన్షియాకు అతిపెద్ద కారణాలలో ఒకటిగా నిలిచింది.

**భారత్‌లో పెరుగుతున్న ముప్పు**

భారత్‌లో 10 కోట్ల మందికి పైగా డయాబెటిస్, అధిక రక్తపోటు సమస్యలతో బాధపడుతున్నారు. ఈ రెండు వ్యాధులు కంటిలోని రెటీనాకు, చెవిలోని కాక్లియాకు రక్తాన్ని సరఫరా చేసే అతి సూక్ష్మమైన రక్తనాళాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. డయాబెటిక్ రెటినోపతీ లక్షణాలు చాలాకాలం వరకు బయటపడవు. అవి తెలిసేసరికే దృష్టికి నష్టం జరిగిపోతుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు ఏటా తప్పనిసరిగా రెటీనా పరీక్ష చేయించుకోవాలి. డయాబెటిస్ ఉన్నవారిలో వినికిడి లోపం వచ్చే ప్రమాదం కూడా రెండింతలు ఎక్కువ.

**ఆచరణీయమైన సలహాలు**

నిపుణుల ప్రకారం, 30–40 ఏళ్ల వయసులో ప్రతి ఒక్కరూ బేస్‌లైన్ రెటీనల్ స్కాన్, పూర్తిస్థాయి వినికిడి పరీక్ష చేయించుకోవాలి. ఆ తర్వాత ప్రతి 3–5 ఏళ్లకు ఒకసారి పునఃపరీక్ష అవసరం. డయాబెటిస్, అధిక రక్తపోటు, కుటుంబంలో గ్లకోమా చరిత్ర ఉన్నవారు ఏటా ఈ పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. చెవుల రక్షణకు ఇయర్‌ఫోన్స్‌ను 60% కంటే తక్కువ వాల్యూమ్‌తో 60 నిమిషాలకు మించి వాడకపోవడం (60/60 నియమం) మంచిది. రక్తంలో చక్కెర, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం, ధూమపానం మానేయడం వంటివి చాలా ముఖ్యం. సమస్యలు గుర్తించిన వెంటనే కళ్లద్దాలు, వినికిడి పరికరాలు వాడటానికి సంకోచించకూడదు.



# కణితులు లేని క్యాన్సర్లు

## ఇది రక్త క్యాన్సర్ అవగాహన మాసం

క్యాన్సర్ అనగానే కణితులు గుర్తుకొస్తుంటాయి. కానీ రక్తక్యాన్సర్లు భిన్నం. వీటిల్లో కణితులేమీ ఉండవు. పైగా తొలిదశలో రోజువారీ నిస్సత్తువ, జలుబు మాదిరి లక్షణాలు ఉండటం వల్ల పోల్చుకోవటం కష్టమవుతుంది. అందుకే వీలైనంత ముందుగా గుర్తించేలా అవగాహన కలిగుండటం మంచిది.

మన రక్తంలో చాలారకాల కణాలుంటాయి. ముఖ్యంగా చెప్పుకోవాల్సినవి ఎర్ర కణాలు, తెల్ల కణాలు, ప్లేట్‌లెట్లు. వీటిల్లో వేటి నుంచైనా క్యాన్సర్లు పుట్టుకురావచ్చు. ప్రధానమైనవి ఇవీ..

1. లుకీమియా: రక్తం ఏర్పడటంలో పాలు పంచుకునే ఎముకమజ్జలో మొదలయ్యే రకం. ఇందులో అసహజ తెల్లరక్త కణాలు విపరీతంగా పుట్టుకొస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లతో పోరాడే శక్తి సన్నగిల్లుతుంది. ఆరోగ్యకరమైన ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పడిపోతుంది. లుకీమియాలో అక్యూట్/క్రానిక్ లింఫోసైటిక్, అక్యూట్/క్రానిక్ మైలాయిడ్.. ఇలా చాలారకాలు ఉన్నాయి. ఆయా రకాలను బట్టి నిస్సత్తువ, తరచూ ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, తేలికగా చర్మం కంది పోవటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

2. లింఫోమా: ఇది రోగనిరోధక వ్యవస్థలో భాగమైన లింఫోసైట్లు అనే ఒకరకం తెల్ల రక్తకణాల్లో తలెత్తే క్యాన్సర్. ఇందులో ప్రధానంగా హాడ్జ్‌కిన్, నాన్ హాడ్జ్‌కిన్ అని రెండు రకాలున్నాయి. లింఫ్ గ్రంథులు ఉబ్బటం, విడవకుండా లేదా అకారణంగా జ్వరం, రాత్రిపూట చెమటలు, అకారణంగా బరువు తగ్గటం, అదేపనిగా నిస్సత్తువ, చర్మం దురద లేదా మార్పులు, ఆయా భాగాల్లో అకారణంగా నొప్పి పుట్టటం వంటి లక్షణాలు తలెత్తుతుంటాయి. అలాగని ఇవి కచ్చితంగా లింఫోమా సంకేతాలే అని చెప్పటానికి లేదు. ఎందుకంటే ఇలాంటి లక్షణాలు ఇతరత్రా జబ్బుల్లోనూ కనిపిస్తుంటాయి. అయితే లక్షణాలు విడవకుండా వేధిస్తుంటే మాత్రం డాక్టర్‌ను సంప్రదించి, పరీక్షించుకోవటం ముఖ్యం.

3. మైలోమా: రక్తంలోని ప్లాస్మా కణాలు ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవటానికి తోడ్పడే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంటాయి. వీటిల్లో వచ్చేదే మైలోమా. అసహజ ప్లాస్మా కణాలు ఎముకమజ్జలో పోగుపడి ఆరోగ్యకరమైన రక్తం ఉత్పత్తినీ ప్రభావితం చేస్తాయి. ఇవి ఎముకలనూ దెబ్బతీయొచ్చు. కిడ్నీల వంటి ఇతరత్రా అవయవాల మీదా ప్రభావం చూపొచ్చు. ఎముక నొప్పి.. ముఖ్యంగా వీపు లేదా పక్కటెముకల్లో నొప్పి, తరచూ ఇన్‌ఫెక్షన్లు, అదేపనిగా అలసట, తేలికగా చర్మం కందటం లేదా రక్తస్రావం, బలహీనత, ఆయాసం, తేలికగా ఎముకలు విరగటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. అయితే చాలామందికి తొలిదశలో పెద్దగా లక్షణాలేమీ ఉండకపోవచ్చు. కొన్నిసార్లు ఇతరత్రా జబ్బుల కోసం పరీక్షలు చేసేటప్పుడూ మైలోమా బయటపడుతుంటుంది.

# జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

### 1. పరిశుభ్రత

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

### 2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

### 3. హైడ్రేటెడ్ గా ఉండండి

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

### 4. బాగా నిద్రపోండి

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

### 5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

### 6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

### 7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

### 8. నివారణ కంటే నివారణ ఉత్తమం

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

**200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య**

**650 మిలియన్ల మంది ఊబకాయులే!**

**హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు**

**ఊబకాయులను వెంటాడే మధుమేహం!**

ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందించింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం



చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

# హర్మన్ సెంచరీ, దీప్తి రికార్డు శతకం.. వడోదరలో టీమిండియా పరుగుల వెల్లువ

## జింబాబ్వేతో రెండో వన్డేలో హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మ శతకాలు

## ఆరంభంలో తడబడిన భారత మహిళల జట్టు

## రికార్డు భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్న హర్మన్, దీప్తి

## నిర్ణీత 50 ఓవర్లలో 328 పరుగుల భారీ స్కోరు

## ఆరో స్థానంలో సెంచరీతో దీప్తి శర్మ అరుదైన రికార్డు



వడోదర వేదికగా జింబాబ్వేతో జరుగుతున్న రెండో వన్డేలో భారత మహిళల జట్టు మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (126), ఆల్ రౌండర్ దీప్తి శర్మ (106 నాటౌట్) శతకాలతో చెలరేగారు. ఆరంభంలో కేవలం 19 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఈ ఇద్దరూ తమ అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆదుకున్నారు. ఫలితంగా టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 328 పరుగుల భారీ స్కోరు సాధించింది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. స్టార్ ఓపెనర్లు స్మృతి మంధాన (0), షఫాలీ వర్మ (8) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన హర్మన్‌ప్రీత్, ప్రతికా రావల్ (61)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. వీరిద్దరూ మూడో వికెట్‌కు 124 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అర్ధశతకం పూర్తి చేసుకున్న తర్వాత ప్రతిక భారీ షాట్‌కు యత్నించి ఔటైంది.

ఈ దశలో దీప్తి శర్మతో కలిసి హర్మన్‌ప్రీత్ అసలైన విధ్వంసం సృష్టించింది. ఈ జోడీ జింబాబ్వే బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ పరుగుల వరద పారించింది. హర్మన్‌ప్రీత్ 121 బంతుల్లో 15 బౌండరీలతో 126 పరుగులు చేయగా, దీప్తి శర్మ కేవలం 86 బంతుల్లో 15 ఫోర్లతో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 153 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. భారత మహిళల క్రికెట్‌లో ఐదో వికెట్‌కు లేదా ఆ తర్వాతి స్థానాలకు ఇదే అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం.

ఈ మ్యాచ్‌లో దీప్తి శర్మ పలు రికార్డులు సృష్టించింది. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. అలాగే, కేవలం 83 బంతుల్లోనే శతకం పూర్తి చేసి, భారత మహిళల తరపున ఐదో వేగవంతమైన సెంచరీని నమోదు చేసింది. హర్మన్‌ప్రీత్‌కు ఈ మ్యాచ్‌లో మూడుసార్లు జీవనదానం లభించడం గమనార్హం.మొత్తం మీద, హర్మన్, దీప్తిల అద్భుత ప్రదర్శనతో భారత్ భారీ స్కోరు సాధించింది. ఈ కొండంత లక్ష్యాన్ని ఛేదించడం జింబాబ్వేకు దాదాపు అసాధ్యమనే చెప్పాలి. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

**సంక్షిప్త స్కోర్లు:**

భారత్: 328/6 (50 ఓవర్లలో)
హర్మన్‌ప్రీత్ కౌర్ – 126
దీప్తి శర్మ – 106లి
ప్రతీక రావల్ – 61
జింబాబ్వే బౌలర్లు: నోమ్వెలో సిబాండ 2/38

# ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో పీవీ సింధుకు నిరాశ.. ఆన్ సే యంగ్ చేతిలో వరుసగా 11వ సారి ఓటమి



ఫ్రెంచ్ ఓపెన్ 2026 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ ఫైనల్‌లో పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. వరల్డ్ నంబర్ 1 ఆన్ సే యంగ్‌తో మూడు గేమ్‌ల పాటు పోరాడినా ఓడిపోయింది. ఆదివారం (అక్టోబర్ 25) జరిగిన ఈ మ్యాచ్‌లో రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్, మాజీ ప్రపంచ ఛాంపియన్ అయిన సింధు 16–21, 21–11, 21–12 తేడాతో సౌత్ కొరియన్ స్టార్ ప్లేయర్ చేతిలో ఓడిపోయింది. ఈ మ్యాచ్ అరేనా గ్రాండ్ పారిస్‌లో గంటకు పైగా హోరాహోరిగా సాగింది.

ప్రపంచ ర్యాంకింగ్‌లో 11వ స్థానంలో ఉన్న సింధు తన ఏడవ బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్, ఈ సీజన్‌లో రెండవ టైటిల్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. జూలైలో జపాన్ ఓపెన్ గెలిచిన సింధు, ఆన్ సే యంగ్ చేతిలో ఓడిపోయింది. ఆన్ సే యంగ్ చేతిలో పీవీ సింధు ఓడిపోవడం వరుసగా ఇది 11వ సారి కావడం గమనార్హం. ఫస్ట్ గేమ్‌లో సింధు అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. స్టాటింగ్ లో ఇరువురూ సమానంగా ఉండగా, 11–ఆల్ తర్వాత సింధు ఆధిక్యం సాధించి మొదటి గేమ్ గెలుచుకుంది. ఆన్ సే యంగ్‌తో జరిగిన 11 మ్యాచ్‌లలో సింధు ఒక గేమ్ గెలవడం ఇది కేవలం రెండవసారి మాత్రమే. గతంలో 2023 బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌ల క్వార్టర్ ఫైనల్‌లో ఆమె మొదటి గేమ్ గెలిచినా, చివరికి ఓడిపోయింది. రెండో గేమ్‌లో ఆన్ సే యంగ్ పుంజుకుంది. ఇంటర్వెల్ దగ్గర 11–7 ఆధిక్యం సాధించి,

తర్వాత స్కోర్‌ను సమం చేసుకుంది. మూడో గేమ్ ప్రారంభంలో సింధు కొంతవరకు తట్టుకున్నా, ఆన్ సే యంగ్ క్రమంగా డామినెన్స్ చేసింది. ఆరు వరుస పాయింట్లు సాధించి 15–9 ఆధిక్యం సంపాదించి, చివరికి టైటిల్ సొంతం చేసుకుంది.సింధు రన్నరప్‌గా నిలవడంతో ఫ్రెంచ్ ఓపెన్‌లో భారత్ మహిళల సింగిల్స్ ఛాంపియన్ ఇంకా కలగానే మిగిలిపోయింది. 1998లో అపర్ణా పోపట్ చివరిసారి టైటిల్ గెలుచుకోగా, సైనా నెహ్వాల్ 2012లో రన్నరప్‌గా నిలిచింది.

# ఫోన్ తగ్గించి ఆటలకు సమయం ఇవ్వండి..



డిజిటల్ యుగంలో గంటల తరబడి ఒకే చోట కూర్చునే నేటి యువతరం జీవనశైలిపై భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం లేదా ఏదో ఒక క్రీడ ఆడాలని పిలుపునిచ్చారు. బెంగళూరులో ప్రముఖ రచయిత జావేద్ అక్తర్‌తో కలిసి పాల్గొన్న ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇరువురు దిగ్గజాలు నేటి యువత ఆరోగ్యం, ఆలోచన విధానాలపై అద్భుతమైన చర్చ జరిపారు.

**ధోనీ హెచ్చరిక:**

నేటి తరం జీవనశైలిలో వచ్చిన మార్పులను ఎంఎస్ ధోనీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు మానవ జీవితంలో నిరంతర కదలిక సహజంగా ఉండేది.. కానీ నేటి తరం యువత ఇంట్లో నుంచి కారులో ఆఫీసుకు వెళ్లడం, గంటల తరబడి కుర్చీవడానికే పరిమితమైందన్నాడు. దీనివల్ల శరీరానికి కనీస శ్రమ కూడా దక్కడం లేదు.. నూనెలో వేయించిన పదార్థాలు, చక్కెర అధికంగా ఉండే జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ తీనడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని తేల్చి చెప్పాడు. ఈ బద్ధకపు లైఫ్‌స్టైల్ ప్రభావం ఇప్పుడే తెలియకపోయినా.. 30 ఏళ్ల వయస్సు దాటిన తర్వాత తీవ్ర అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినే వరకు వేచి చూడకండి అని ఎంఎస్ ధోనీ హెచ్చరించారు. ప్రతి రోజూ మైదానంలోకి దిగి ఏదో ఒక ఆట ఆడాలని సూచించారు.

**జావేద్ అక్తర్ ప్రశంసలు:**

ఇదే వేదికపై పాల్గొన్న ప్రముఖ కవి, రచయిత జావేద్ అక్తర్ నేటి యువతపై తన అభిప్రాయాలను పంచుకుంటూ అరుదైన ప్రశంసలు గుప్పించారు. పాత తరాలతో పోలిస్తే నేటి జెన్–జెడ్ తరం ఎన్నో విషయాల్లో ఎంతో పరిణతి చెందింది. మా తరం తరచుగా పాత ఆలోచనలు, మూస పద్ధతుల్లో చిక్కుకుపోయేది. కానీ నేటి యువత నైతిక విలువలు, సానుకూల ధోరణిలో ఎంతో ముందుంది. పెద్దవాళ్లమైన మనం మనకే అన్నీ తెలుసని భావించకుండా, కొత్త తరం ఆలోచనల నుంచి నేర్చుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని జావేద్ అక్తర్ అభిప్రాయపడ్డారు.

# రామ్ చరణ్ ఆ రెండు పాత్రల్లో కనిపిస్తే మామూలుగా ఉండదా?

తెలుగు సినిమా ఇండస్ట్రీలో కెరియర్ ను స్టార్ట్ చేసిన రామ్ చరణ్ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ గా అవతరించాడు. 'ఆర్ఆర్ఆర్' మూవీలో రామరాజు పాత్ర తనను ప్రపంచానికి పరిచయం చేసింది. హాలీవుడ్ మేకర్స్ సైతం రామ్ చరణ్ నటనకు ఫిదా అయ్యారు. ప్రస్తుతం సుకుమార్ డైరెక్షన్లో చేస్తున్న సినిమా విషయంలో ఆయన స్పెషల్ కేర్ తీసుకుంటున్నాడు. పాన్ వరల్డ్ నేపథ్యంలో తెరకెక్కే ఈ సినిమాతో మరోసారి ప్రపంచ సినీ ప్రేక్షకులను అలరించాలనే ప్రయత్నం చేస్తున్నాడు...



లైమ్ గ్రీన్ దుస్తుల్లో ఆకట్టుకుంటున్న రాయ్ లక్ష్మి

**వైవిధ్యమైన పాత్రల్లో రామ్ చరణ్...**



మెగా పవర్ స్టార్ గా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న రామ్ చరణ్ కెరియర్ లో ఎన్నో డిఫరెంట్ పాత్రలను పోషించాడు. కానీ అతను ఒక రెండు పాత్రల్లో కనిపిస్తే మాత్రం సంచలనమైన రికార్డులు నమోదవుతాయి... 'డార్క్ షేడ్స్ ఉన్న గ్యాంగ్ స్టర్' గా తను కనిపిస్తే చూడాలని అతని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు రామ్ చరణ్ అలాంటి పాత్రలో నటించలేదు. స్టైలిష్ డాన్ లుక్ లో కనిపిస్తే ఇండస్ట్రీ రికార్డులు బ్రేక్ అవుతాయి. పాన్ ఇండియాలో సైతం రామ్ చరణ్ కు స్పెషల్ క్రేజ్ ఉంది. కాబట్టి వాళ్లు సైతం ఈ సినిమా మీద ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించే అవకాశాలైతే ఉన్నాయి...

రామ్ చరణ్ ఆర్మీ సోల్జర్ గా కనిపిస్తే చూడాలని చాలా మంది ప్రేక్షకులు కోరుకుంటున్నారు. నిజానికి ఆయన 'ఆర్ఆర్ఆర్' సినిమాలో బ్రిటిష్ సైన్యం లో పనిచేసే పోలీస్ ఆఫీసర్ గా కనిపించాడు. ఈ జనరేషన్లో ఇండియా తరపున ఫైట్ చేసే ఒక సిన్సియర్ ఆర్మీ ఆఫీసర్ గా కనిపిస్తే చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. డిఫరెంట్ పాత్రలు దొరికితే తన మార్క్ చూపిస్తూ ప్రేక్షకులను అలరిస్తాడని రామ్ చరణ్ అభిమానులు భావిస్తున్నారు. రామ్ చరణ్ ఇప్పటికే వైవిధ్యభరితమైన పాత్రల కోసం వెతుకుతున్నప్పటికి ఆయనకి రూరల్ బ్యాక్ డ్రాప్ కథలే వస్తున్నాయి. ప్రస్తుతం కొంతమంది దర్శకులు డిఫరెంట్ సబ్జెక్ట్ లతో రామ్ చరణ్ ను సంప్రదిస్తున్నట్టుగా తెలుస్తుంది. రాబోయే రోజుల్లో రామ్ చరణ్ చాలా సంవత్సరాల పాటు గుర్తుండిపోయే క్యారెక్టర్లలో నటించడానికి సిద్ధమవుతున్నాడు...

**రామ్ చరణ్ లైనప్**

ప్రస్తుతం సుకుమార్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ పూర్తయిన తర్వాత పాన్ ఇండియా స్టార్ డైరెక్టర్స్ సందీప్ రెడ్డి వంగ, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లు రామ్ చరణ్ లైనప్ లో ఉన్నట్టుగా సమాచారం. ఇది వర్కౌట్ అయితే రామ్ చరణ్ క్రేజ్, మార్కెట్ అమాంతం తార స్థాయి కి వెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి...



అందమైన ఐవరీ రంగు చీరలో అద్భుతంగా కనిపిస్తున్న జాన్వీ కపూర్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965